ఈనాడు
సంగారెడ్డి
బుధవారం 3 జనవరి 2018
16 పేజీలు



జలాశయం నుంచి నీరందించే పైపులు(పాతచిత్రం)

యాసంగికి వెన్నుదన్ను

- 37 వేల ఎకరాలకు సింగూరు నీరు
- నేడు బాబూమోహన్ చేతుల మీదుగా విడుదల

న్యూస్‌టుడే, పుల్కల్

సింగూరు జలాశయం నుంచి ఎట్టకేలకు సాగుకు నీటిని విడుదల చేయనున్నారు. జలాశయం నుంచి గత ఏడాది నవంబరులో 14 టీఎంసీల నీటిని నిజామాబాద్ జిల్లాలోని ఎస్సారెస్పీకి తరలించారు. మిగిలిన 16 టీఎంసీల నుంచి కాలువల ద్వారా యాసంగి సాగుకు నీరిస్తారో... లేదో అన్న ఆందోళన రైతుల్లో వ్యక్తమైంది. దాంతో రబీ కోసం దుక్కులు దున్నకుండా వదిలేశారు. ఇప్పటికే 90 చెరువుల్లో నీరుండటంతో వాటి పరిధిలోని రైతులు నార్లు పోసుకున్నారు. మిగతా రైతులు కాలువల ద్వారా నీళ్లొస్తే

...మిగతా 7లో



ముదిమాణిక్యం శివారులో సాగుకు నోచుకోనున్న పొలం

మల్లెవాని కుంటలో కబ్జా గబ్బు



కుంటను క్రమంగా మట్టితో పూడ్చేస్తున్నారిలా...

కట్టు కాలువలు మాయం • వెంచర్‌లో కలిసిపోతున్న శిఖం భూమి • ఇక్కడ ఎకరా రూ.25 లక్షల విలువ

ఈనాడు, సంగారెడ్డి

జలముంటేనే జీవం తొణికిసలాడుతుంది. నీరున్న ప్రాంతాలను ఆలంబనగా చేసుకుని జీవ వైవిధ్యం పరిఢవిల్లుతుంది. అందుకే పెద్ద జలాశయాలు మొదలు చిన్న కుంటల వరకు అన్నింటినీ రక్షించడానికి, పునరుద్ధరించడానికి రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకాన్ని కోట్లాది రూపాయల ఖర్చుతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది. జల వనరుల్లోకి నీటిని తీసుకొచ్చే కట్టు కాలువలు, చెరువుల కట్టలు, అలుగులు, పొలాలకు నీటిని సరఫరా చేసే మాటు కాలువలను బాగు చేస్తోంది. ఇలా ఎంతగా శ్రమిస్తున్నా గ్రామాలు, పట్టణాలు, రహదారులకు సమీపంలో ఉన్న జలవనరులపై కబ్జాదారుల కన్ను పడుతోంది. ఇందుకు తాజా ఉదాహరణగా కొండాపూర్ మండలం మల్లేపల్లి శివారులోని మల్లెవానికుంట నిలుస్తోంది. పరిమాణం చిన్నదే అయినా నీటిని నిలిపి, భూగర్భ జలాలను సంరక్షించే వనరు కావడంతో కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఈ నేపథ్యంలో ఈ అంశమై 'ఈనాడు-ఈటీవీ తెలంగాణ' పరిశీలన చేపట్టగా పలు ఆందోళన కలిగించే విషయాలు వెల్లడయ్యాయి. ఇవీ వివరాలు...

ఈనాడు ఈటీవీ తెలంగాణ పరిశీలన



ఫీడర్ ఛానల్‌నూ పూడ్చేస్తున్నారిలా

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి నుంచి మల్లేపల్లికి వెళ్లే రోడ్డుకు అత్యంత సమీపంలో మల్లేపల్లి శివారులో మల్లెవానికుంట ఉంది. నీటి పారుదల శాఖ అధికారులు చెబుతున్న ప్రకారం 3.21 ఎకరాల విస్తీర్ణంలో కుంట, మరో 38 గుంటల మేర బఫర్ జోన్ విస్తరించింది. గతంలో దీని శిఖం భూమిని ఆనుకుని రైతులు పొలాలు సాగు చేసుకునేవారు. అధికారులు మిషన్ కాకతీయ మొదటి విడతలో భాగంగా రూ.4.66 లక్షలు వెచ్చించి కుంటను పునర్ధురించారు. ఇక్కడి భూముల ధరలు అనూహ్యంగా పెరిగాయి. బహిరంగ విపణిలో ఎకరాకు రూ.25 లక్షల వరకు పలుకుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ అవకాశాన్ని అదనుగా చేసుకుని స్థిరాస్తి వ్యాపారులు భారీ వెంచర్లు వేస్తూ పొలాలను ఇళ్ల స్థలాలుగా మార్చేస్తున్నారు. ఈ క్రమంలో కుంట స్వరూపాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు. అయితే... కుంట మొత్తం ఏ సర్వే సంఖ్యలో విస్తరించి ఉందనే విషయాన్ని అటు నీటిపారుదల ఇటు రెవెన్యూ విభాగాలకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది చెప్పలేకపోతున్నారు. పాత పహాణీల్లో కుంట ఉన్నట్లుగా నమోదైందని, తాజా దస్త్రాల్లో అదీ లేదని స్థానిక వీఆర్‌ఓ మానయ్య చెబుతుండటం గమనార్హం. గతంలో ఈ

...మిగతా 7లో

ఫలితమిచ్చిన పాలి'టెక్నిక్'

వసతి గృహాల్లో నైపుణ్య మంత్రం • పది నుంచే ప్రత్యేక శిక్షణ తరగతులు • రాష్ట్రవ్యాప్తంగా అమలుకు నిర్ణయం

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

ఉన్నత చదువులపై ఎన్నో ఆశలతో మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన ఎస్సీ విద్యార్థుల వెన్నుతట్టడానికి సంగారెడ్డి జిల్లా అధికారులు చేసిన ప్రయత్నం చక్కటి ఫలితాలు ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఎస్సీ వసతి గృహాల విద్యార్థులకు వరంగా మారనుంది. సాంకేతిక విద్యా సంస్థల్లో ప్రవేశాలు పొందేందుకు ర్యాంకులు సాధించేలా వారికి శిక్షణ ఇవ్వనున్నారు. ఇవీ వివరాలు...

ఎస్సీ వసతి గృహాల్లో పేద విద్యార్థులే ఉంటారు. తమ పిల్లలు ఉన్నత చదవులు చదివి ప్రయోజకులుగా కావాలని వారి తల్లిదండ్రులు ఆకాంక్షిస్తుంటారు. అందుకే తమ ఊళ్లకు దూరంగా ఉన్న హాస్టళ్లలో చదివిస్తున్నారు. ఇలాంటి విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సాంకేతిక నిపుణులుగా మార్చేలా నైపుణ్యాభివృద్ధి పేరిట ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాచరణ రూపొందించింది. ఈ ఏడాది నుంచి దీన్ని



చదువుకుంటున్న ఎస్సీ వసతి గృహ విద్యార్థులు

అమలు చేసేందుకు ఇప్పటి నుంచే సంసిద్ధం అవుతోంది. అయితే... ప్రయోగాత్మక నమూనా కింద మొదటి ఏడాది కొద్ది మందికే ఈ అవకాశం లభించనుంది. గత ఏడాది సంగారెడ్డి జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని వసతి గృహాల్లోని పదో తరగతి విద్యార్థులకు స్థానిక హాస్టల్‌గడ్డ వద్ద ఉన్న ఇంటిగ్రేటెడ్ వసతిగృహంలో వేసవి సెలవుల్లో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కోసం ఇరవై రోజులపాటు ఉచిత శిక్షణను ఇచ్చారు. ఇక్కడ 84 మందికి శిక్షణ ఇస్తే వారిలో 18 మంది విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాలల్లో సీటు వచ్చింది. నెల రోజుల క్రితం జరిగిన హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులు నిర్వహించిన దృశ్య సమీక్షలో ఈ విషయాన్ని స్థానిక అధికారులు వివరించారు. వారి చొరవను మెచ్చుకున్న అధికారులు... ఇదే ప్రయత్నాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి సాధ్యాసాధ్యాలపై చర్చించారు. వెంటనే కసరత్తు ప్రారంభించారు. ఈ ఏడాది ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. ఏప్రిల్ 2వ తేదీన పదో తరగతి పరీక్షలు ముగుస్తాయి. ఈ విద్యార్థులు ఇంటికి వెళితే పనుల్లోకి వెళ్లే అవకాశం సైతం ఉంటుంది. ఫలితంగా

...మిగతా 7లో



మొగడంపల్లి మండలం ఉప్పర్‌పల్లితండాలో మోతీమాత ఆలయం పరిసరాలు మంగళవారం రెండోరోజు జనసంద్రాన్ని తలపించాయి. సుమారుగా లక్షకు పైగా భక్తులు తరలిరావచ్చినట్లు ఆలయ ప్రతినిధులు తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారికి భక్తులు నైవేద్యాలు సమర్పించారు. ఎమ్మెల్సీలు ఫరీదుద్దీన్, రాములునాయక్, జహీరాబాద్ ఎమ్మెల్యే గీతారెడ్డి, కర్ణాటక రాష్ట్ర చించోళి ఎమ్మెల్యే ఉమేష్‌లాల్‌జాదవ్ పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. అమ్మవారి చెంతనే ఉండి భజనలు చేయడానికి వేలాది మంది గిరిజనులు ఆలయం నుంచి దాదాపు అర కిలోమీటరు దూరం వరకు గుడారాలు వేసుకున్నారు.

...వివరాలు 6వ పేజీలో

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కరస్‌గుత్తి, నాగల్‌గిద్ద, న్యూస్‌టుడే: ఆర్ అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలైన సంఘటన నాగల్‌గిద్ద మండల పరిధిలోని కరస్‌గుత్తి వద్ద మంగళవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, గ్రామస్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మోర్గి గ్రామానికి చెందిన గజానన్, అశోక్, రాజు, అశోక్ కర్ణాటకలోని జంగి నుంచి మోర్గికి కారులో వస్తుండగా కరస్‌గుత్తి వద్ద రోడ్డు విస్తరణ కోసం తవ్వి వదిలేసిన గుంతలో కారు పడిపోయింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న అశోక్, రాజు, గజానన్‌కు గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని కరస్‌గుత్తి ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి ఖేడ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆరు నెలల కిందట తవ్విన గుంతలు ఇప్పటికీ పూడ్చకుండా అర్ధంతరంగా వదిలేశారని స్థానికులు ఆరోపించారు. రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.


గుంతలో పడిన కారు


గాయపడిన యువకుడు

అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన కారు

హత్నూర: మద్యం మత్తులో అతివేగంగా కారును నడపడంతో అదుపుతప్పి చెట్టుకు ఢీకొంది. వాహనంలో ఉన్న ఇద్దరికి ప్రాణాప్రాయం తప్పింది. ఈ ఘటన మంగళవారం సాయంత్రం హత్నూర మండలం మంగాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. వివరాలు ఇలా.. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన సమంత్ (32) హైదరాబాద్‌లో ఉంటూ బాలానగర్‌లోని వరుణ్ మోటార్స్‌లో సర్వీస్ అడ్వైజర్‌గా పని చేస్తున్నారు. అతడి స్నేహితుడికి చెందిన కారులో తనతో పాటు ఉంటున్న మిత్రులు గణేష్, రాజులతో కలిసి మెదక్ జిల్లా చిలప్‌చెడ్‌లో ఉంటున్న మహబూబ్ అనే అతడు దగ్గరకు మంగళవారం వచ్చారు. వీరిలో సమంత్, రాజులు మద్యం తాగారు. సమంత్ మత్తులో వాహనాన్ని నడుపుతూ హత్నూర మండలం మీదుగా బాలానగర్‌కు బయలుదేరారు. మార్గమధ్యలో దౌల్తాబాద్‌కు వచ్చిన తర్వాత వాహనం నడిపిస్తానని గణేష్ కోరగా సమంత్ నిరాకరించాడు. దీంతో గణేష్ కారు దిగి ఆటోలో వెళ్లాడు. దౌల్తాబాద్ దాటిన తర్వాత మంగాపూర్ గ్రామ శివారులోకి రాగానే కారు అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లి చెట్టును ఢీకొట్టాడు. ఈ ఘటనలో కారు ముందుభాగం ధ్వంసమైంది. వాహనంలో ఎయిర్‌బెలూనులు తెరుచుకోవడంతో సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు.


మంగాపూర్ శివారులో ఘటనా స్థలం

లక్ష్యం చేరేదెప్పుడు..?

• గొర్రెల యూనిట్ల పంపిణీలో జాప్యం • ఎదురుచూపుల్లోనే కాపర్లు

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

పెంపకందారులకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గొర్రెల యూనిట్ల పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా గొర్రెల పెంపకందారులకు ప్రయోజనం చేకూరుతోంది. ఇంతవరకు బాగానే ఉన్నా యూనిట్ల గ్రౌండింగ్ విషయంలో జాప్యం జరుగుతోంది. లబ్ధిదారులుగా ఎంపికైన వారు తమ గొర్రెలు ఎప్పుడు ఇస్తారా? అని ఎదురుచూడాల్సివస్తోంది. మరోవైపు మరో మూడు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగియనుండటంతో ఈలోగా తమకు ప్రయోజనం చేకూరుతుందో లేదోనని ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో గొర్రెల పంపిణీ తీరుపై 'న్యూస్‌టుడే' కథనం.

జిల్లాలో గొల్లకుర్మ, యాదవుల్లో ఎక్కువ మంది గొర్రెల పెంపకంతో ఉపాధి పొందుతున్నారు. వ్యవసాయంతోపాటు అనుబంధంగా వీటిని పెంచుతూ ఆర్థికంగా నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయినప్పటికీ రాష్ట్రంలో మాంసం అవసరాలకు సరిపడా గొర్రెలు లేకపోవటంతో దిగుమతులు చేసుకోవాల్సిన పరిస్థితి. పెంపకందారుల్లో ఎక్కువ మంది ఒకటి రెండు గొర్రెలు మాత్రమే పెంచుతుండటమే దీనికి కారణం. ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో ఎక్కువ గొర్రెలు కొనుగోలు చేయలేకపోతున్నారు. దీనిని గుర్తించిన ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల్లో సభ్యులుగా ఉన్న 30,896 మందికి పంపిణీ చేయాలని నిర్ణయించింది. గ్రామ సభలు నిర్వహించి గొర్రెల పంపిణీ కోసం వీరందర్ని లబ్ధిదారులగా ఎంపికచేశారు. మొదటి విడత(2017-18)లో 'ఎ' జాబితా కింద ఎంపికచేసిన 15,551 మందికి ఈ సంవత్సరం మార్చి 31లోగా గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాల్సి ఉంది. మిగతా వారిని 'బి' గ్రూపులో చేర్చి వారికి వచ్చే ఆర్థిక సంవత్సరం(2018-19)లో పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.


గొర్రెలు



పశుసంవర్ధక శాఖ కార్యాలయం

- • జిల్లాలో గొల్లకుర్మ, యాదవుల జనాభా : 48,814
- • గొల్లకుర్మ, యాదవుల కుటుంబాలు: 11,210
- • గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలు: 503
- • గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల్లో సభ్యులు: 30,896.

ఇదీ పంపిణీ తీరు

ఒక్కో యూనిట్‌లో 20 గొర్రెలు, ఒక పొట్టేలు ఉంటాయి. యూనిట్‌కు రూ. 1. 25 లక్షలు కాగా ప్రభుత్వం 75 శాతం అంటే రూ. 93,750 ఇస్తుండగా లబ్ధిదారు వాటా కింద రూ. 31,250 భరించాల్సి ఉంటుంది. ఇందులో రూ. 1. 11 లక్షలు గొర్రెల కొనుగోలుకు మిగతా మొత్తాన్ని బీమా, రవాణా, మందుల కొనుగోలు కోసం ఖర్చుచేయాల్సి ఉంటుంది. జిల్లాలో ఈ సంవత్సరం 15,551 యూనిట్లు పంపిణీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 9,461 మాత్రమే పంపిణీ చేశారు. మిగతావారికి ఎదురుచూపులే మిగులుతున్నాయి.

గొర్రెలు దొరకని పరిస్థితి

గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా వాటిని కొనుగోలు చేసేందుకు అధికారుల బృందాలు ఇతర రాష్ట్రాల్లో పర్యటిస్తున్నాయి. అక్కడే బసచేస్తున్నారు. కర్నూలు, అనంతపూర్, గుంటూరు ప్రాంతాల్లో కొనుగోలుచేశారు. అక్కడ ఇప్పుడు దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు వెళ్లారు. ప్రస్తుతం ఆరు బృందాలు గొర్రెల కోసం అక్కడే ఉన్నా.. విక్రయించేందుకు అక్కడి పెంపకందారులు ముందుకురాకపోవటంతో జాప్యం జరుగుతోంది. గడువులోగా యూనిట్లు పంపిణీ అధికారులకు సవాలుగా మారింది.

ప్రక్రియ వేగవంతానికి చర్యలు

– డా.రామారావు రాథోడ్, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు



గొర్రెల పంపిణీ పథకం కింద యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికి ఆరు బృందాలను మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు పంపాం. గొర్రెలు దొరకటం కష్టంగా మారిన మాట వాస్తవమే. అయినప్పటికీ లక్ష్య సాధనకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నాం.

ఆలుపోట్లు..!

• తగ్గిపోయిన సాగు విస్తీర్ణం • ప్రోత్సాహం కరవు • ఉమ్మడి జిల్లాలో పంట పరిస్థితి



న్యూస్‌టుడే, వర్గల్

తెలుగు రాష్ట్రాలకు కమ్మని ఆలుగడ్డల (బంగాళ దుంపల) రుచులు పంచే రైతులు తీవ్ర నిరాశలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం కరవవ్వటం, కలసిరాని కాలం, ధరలు.. తదితర కారణాలతో ఈసారి ఆలుపంట సాగు భారీగా తగ్గించేశారు. ప్రస్తుతం సాగు చేసినా కనీసం పెట్టుబడి ఖర్చులు వస్తాయోలేదోనన్న ఆందోళన నెలకొంది. దక్షిణ భారతదేశంలో ఎక్కడాలేని విధంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆలుగడ్డ పెద్దఎత్తున సాగు చేస్తారు. ముఖ్యంగా ప్రస్తుత సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ ప్రాంతాల్లో భారీగా పండిస్తారు. ఉమ్మడి జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 10 వేల ఎకరాలు కాగా ప్రస్తుతం సగానికి సగం పడిపోయింది. అంటే ఐదు వేల ఎకరాలకు పరిమితమైంది. గజ్వేల్ పరిధిలోని ములుగు, వర్గల్, మర్కూక్, జగదేవపూర్ తదితర మండలాల్లో సుమారుగా 3 వేల ఎకరాల్లో వేసేవారు. పలు కారణాలతో కేవలం వెయ్యి ఎకరాల్లోనే వేశారు. గతేడాది ధర పతనం కారణంగా రైతులు భారీగా నష్టపోగా పెట్టుబడులు రాకపోవడం... ఈసారి ఉత్తర భారతదేశంలో ధర తక్కువగా ఉండటంతో పాటు అక్కడి శీతలగోదాముల్లో పెద్దమొత్తంలో ఆలు నిల్వలు ఉండటంతో రైతులు వెనక్కితగ్గారు. రబీలో వర్షపాతం తక్కువగా నమోదవ్వటంతో వాతావరణం అనుకూలించదన్న అంచనాకు వచ్చారు.


బిందుసేద్యంలో ఆలుగడ్డ సాగు

శీతాకాలంలో...

చలికాలం ప్రారంభంలో జహీరాబాద్‌తో పాటు గజ్వేల్ ప్రాంతంలో గణనీయంగా ఆలుగడ్డ సాగు చేస్తుంటారు. ఈ పంట జనవరి, ఫిబ్రవరి నెలల్లో మార్కెట్‌లోకి వస్తుంది. ఆ సమయంలో ఆలుధరలు ఒక్కసారిగా వినియోగదారునికి అనుకూలంగా మారుతాయి. ఇక్కడ పండించిన పంట హైదరాబాద్‌తో పాటు తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన పట్టణాలకు ఎగుమతి అవుతుంది. ఈ లెక్కన ఇక్కడి పండించిన పంట తెలుగు రాష్ట్రాల ప్రజలకు తక్కువ ధరతో ఉపయుక్తంగా ఉంటుందని స్పష్టమవుతుంది. అంతేకాకుండా ఇక్కడి నేలల్లో పండించిన పంట ఎంతో రుచికరంగా ఉంటుందన్న పేరు కూడా ఉంది.

ఏదీ చేయూత..

ఆలుగడ్డ స్వల్పకాల పంట కావటంతో ఈ ప్రాంత రైతులు ఖరీఫ్ ముగిసే సమయంలో చెలిక, దుబ్బ నేలల్లో సాగు చేయటానికి ఆసక్తి చూపుతారు. ఇక్కడి రైతులు వ్యయప్రయాసలకోర్చి ఉత్తరప్రదేశ్, పంజాబ్ నుంచి విత్తన సేకరణ చేస్తుంటారు. ఎంతో సున్నితమైన పంట కావటంతో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సి వస్తుంది. పెట్టుబడిలో అత్యధికంగా విత్తనంపైనే వ్యయం చేయాల్సి వస్తుంది. ఈ ఏడాది ఉత్తరప్రదేశ్‌లో ఆలు ధరలు అత్యంత తక్కువగా ఉన్న సమయంలోనే 50 కిలో విత్తనం బస్తాకు రూ. 700 వరకు వెచ్చించారు. ఈ లెక్కన ఎకరాకు విత్తనానికే రూ. 10 వేలకు పైగా వ్యయం అయింది. రైతులను ప్రోత్సహించటానికి గత కొన్ని సంవత్సరాలుగా ఆలువిత్తనానికి రాయితీ ఇస్తామంటూ ప్రభుత్వం చెబుతున్నా కార్యరూపం దాల్చటం లేదు. దీంతో రైతుకు సాగువ్యయం తడిసి మోపెడవుతోంది. ముఖ్యంగా జిల్లాలో కూరగాయల ప్రత్యేక ప్రాంతంగా ప్రకటించిన మండలాల్లోనే ఆలు ఎక్కువగా సాగవుతున్నా చేయూత అందడం లేదు.

అందుబాటులో శీతల గోదాములు

– రామలక్ష్మి, సిద్దిపేట జిల్లా ఉద్యానశాఖాధికారిణి

ఆలు ధరలు తక్కువగా ఉండటంతో ఎక్కువ మంది రైతులను సాగుకు దూరం చేసింది. దీంతో ఈసారి సాగు విస్తీర్ణం భారీగా తగ్గిపోయింది. ఆలు రైతులకు ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న బిందు, తుంపరసేద్యం పరికరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ధర తక్కువగా ఉన్నందున ఎవరైనా రైతులు సరకును నిల్వ చేసుకోవాలనుకుంటే శీతల గోదాములను సిద్ధం చేశాం. ఆలు రైతులకు అన్నిరకాలుగా సహకరించటానికి సిద్ధంగా ఉన్నాం.

మోదీ పిలుపు..



● వైజ్ఞానిక, సామాన్యశాస్త్ర పరిశోధన ప్రయోగాల సమాచారాన్ని మరింత మందికి చేరవేసి, యువతలో ఆ రంగం జిజ్ఞాస రేకెత్తించడానికి ప్రాంతీయ భాషలను విస్తృతంగా వాడాలి.

– కోల్‌కతాలో జరిగిన ఆచార్య సత్యేంద్రనాథ్‌బోస్ 125 జయంతోత్సవాల్లో ప్రధాని నరేంద్ర మోదీ

విద్యార్థులకు మలుపు

● మాతృభాషలోనే ప్రయోగాల సంబంధిత వివరాలు ● హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు తెలుగు మాధ్యమ విద్యార్థులకు వరంగా మారనుంది. ఇప్పటి వరకు సైన్స్ సమాచారం.. ప్రయోగాల పుస్తకాలు ఆంగ్ల మాధ్యమంలోనే ఎక్కువగా ఉన్నాయి. ఇవి ఆ మాధ్యమంలో చదివే విద్యార్థులే ఎక్కువగా వినియోగించుకునే వారు. మాతృభాషలోనే సైన్స్ సమాచారం ఉంచాలని పీఎం పిలుపునివ్వడంతో ప్రభుత్వ బడుల్లో తెలుగు మాధ్యమంలో చదివే పేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. సమాచారమంతా మాతృ భాషలోకి అనువాదం అయితే సైన్స్ కాంగ్రెస్, సైన్స్ ఫెయిర్, సైన్స్ సెమినార్ ఇలా అనేక కార్యక్రమాల్లోనూ తెలుగు విద్యార్థులు పోటీపడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం.



ప్రయోగాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

సైన్స్ కేంద్రం వేదికగా మారాలి..

సంగారెడ్డిలో ఆరు నెలల కిందట జిల్లా పాలనాధికారి ప్రత్యేక కృషితో సైన్స్ కేంద్రాన్ని ఆధునికీకరించారు. ఇక్కడ ప్రతి రోజు వంద మంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రయోగాలు తిలకించడంతోపాటు ప్రయోగం చేసే అవకాశం కల్పిస్తున్నారు. ఇక్కడ ఉన్న చార్టులు ఎక్కువగా ఆంగ్లంలోనే ఉన్నాయి. ఇవి తెలుగులో అందుబాటులో లేకపోవడంతో నిర్వాహకులు కూడా అలాగే ఉంచుతున్నారు. తెలుగు మధ్యమం విద్యార్థులకు ఇవి అర్థం కాక సగం మాత్రమే తెలుసుకొని వెనుతిరుగుతున్నారు. ప్రధాని పిలుపు అమలైతే ఇలాంటి విద్యార్థులకు మాతృభాషలోనే అన్ని వివరాలు లభ్యం అవుతాయి.

పిలుపుతో ముందుకు సాగాలి...

జిల్లాలో 203 ప్రభుత్వ, 2 ఎయిడెడ్, 17 కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 67,764 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ పాఠశాలల్లో ఎక్కువగా తెలుగు మధ్యమంలో బోధన జరుగుతోంది. సైన్స్ ప్రయోగాలు.. సమాచారం ఆంగ్లంలో ఉండడంతో అర్థం కావడం లేదు. సక్సెస్ పాఠశాలలు, గురుకులాలు, ఆదర్శ పాఠశాలల్లోని విద్యార్థులతో పోటీ పడలేకపోతున్నారు. ఎక్కడ పోటీలు నిర్వహించినా ఆంగ్ల మాధ్యమం విద్యార్థులు ముందుటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రధాన మంత్రి మాతృభాషలోనే సైన్స్ సమాచారం అందించాలని ఇచ్చిన పిలుపును మనం అందుకోవాల్సిన అవసరం ఉంది. విద్యాధికారులు తెలుగు మాధ్యమ విద్యార్థులకు అనుగుణంగా పలు అంశాలను తెలుగులోకి తర్జుమా చేయాల్సిన అవసరం ఉంది. ఆంగ్లంలో ఉన్న ప్రయోగాల పేర్లను సైన్స్ ఉపాధ్యాయులు తెలుగులోకి అనువాదం చేసి విద్యార్థులకు బోధించాలి. ఇందుకు సైన్స్ ఉపాధ్యాయులతో పాటు, ఎన్‌సీఈఆర్‌టీ ప్రత్యేక చొరవ తీసుకోవాల్సి ఉంటుంది.

విద్యార్థులకు ప్రయోజనం: వెంకటేశం, సైన్స్ ఉపాధ్యాయుడు, పుల్కల్

మాతృభాషలోనే సైన్స్ సమాచారం సిద్ధం చేసుకోవాలని పీఎం చెప్పడం అభినందనీయం. ఇది తెలుగు మాధ్యమం విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుంది. ఇటీవల కొందరు విద్యార్థులు జాతీయ స్థాయి ప్రదర్శనకు వెళ్లినప్పుడు ఆంగ్లం రాక తీవ్ర ఇబ్బంది పడ్డారు. అప్పటికప్పుడు అవగాహన కల్పించి జాతీయస్థాయిలో అవార్డు సాధించేశా చేశాం. మాతృభాషలోనే సమాచారం లభిస్తే ఇలాంటి ఇబ్బంది ఇక ముందు రాదు.

సులభంగా అర్థం చేసుకుంటారు: విజయ కుమార్, జిల్లా సైన్స్ అధికారి

సైన్స్ ప్రయోగాలు.. విధానాలు ఎక్కువగా ఆంగ్ల భాషలోనే ఉన్నాయి. ఇవి తెలుగు మాధ్యమ విద్యార్థులకు సరిగా అర్థం కావడం లేదు. సైన్స్ కేంద్రంకు వచ్చే విద్యార్థులు ఈ సందేహాన్ని ఎక్కువగా లేవనెత్తుతున్నారు. తెలుగులో సరైన సమాచారం లేకపోవడంతో తాము ఏం చేయలేకపోతున్నాం. ప్రధానమంత్రి పిలుపు పేద విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుంది.



ఇబ్బంది తప్పుతోంది: మరియకుమారి, 9వ తరగతి, పోతిరెడ్డిపల్లి

సైన్స్ పదాలు.. సమాచారం పూర్తిగా అంగ్లంలో ఉండడం వల్ల అర్థం కావడం లేదు. చాలావరకు అర్థం కాక ఇబ్బంది పడుతున్నాం. పూర్తిగా సమాచారం తెలుగులోకి అనువదిస్తే మాకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. ఇప్పటి నుంచే ఈ ప్రక్రియను విద్యాశాఖ అధికారులు ప్రారంభించాలి. అప్పుడే తెలుగు మాధ్యమం విద్యార్థులు ఆంగ్ల మాధ్యమం విద్యార్థులతో పోటీపడగలరు..



తెలుగు విద్యార్థులకు ఉపయోగం

– శ్రీకాంత్, విద్యార్థి, సంగారెడ్డి

మోదీ పిలుపునకు అనుగుణంగా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. మాతృభాష కనుమరువతున్న తరుణంలో సైన్స్ సమాచారం తెలుగులో అందులోకి మార్చాలని పిలుపునివ్వడం మంచి నిర్ణయం. దీనివల్ల చాలా మంది తెలుగు విద్యార్థులకు ప్రయోగాల సమాచారం చేరుతుంది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారికి ఉపయోగంగా ఉంటుంది.

ఆర్టీసీ డీవీఎం బాధ్యతల స్వీకరణ



రాజశేఖర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

సంగారెడ్డి టౌన్: ఆర్టీసీ డివిజనల్ రాజశేఖర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాలోని డిపోలను ఆయన పర్యవేక్షించనున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ కేడర్‌కు ఆయనను కేటాయించారు. సంగారెడ్డి డివిజనల్ మేనేజర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఇక్కడ డీవీఎంగా పనిచేస్తున్న రామును ఆయన విజ్ఞప్తిమేరకు ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేశారు. బాధ్యతలు చేపట్టిన డీవీఎం రాజశేఖర్ మొదట ప్రాంతీయ మేనేజర్ రఘునాథరావును కలిశారు. ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది, కార్మిక సంఘాల నాయకులు రాజశేఖర్‌కు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

ఉత్తమ ఫలితాసాధనకు కృషి: డీఈఓ



తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం కాలమానిని ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాధికారిణి

సంగారెడ్డి మున్సిపాలిటీ: పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో ప్రధానోపాధ్యాయులు కీలకంగా కృషి చేయాలని జిల్లా విద్యాధికారిణి విజయకుమారి పేర్కొన్నారు. తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని మంగళవారం ఆమె చాంబర్‌లో ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. ఇప్పటినుంచే కార్యచరణ అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి సచ్చిదానంద రెడ్డి, ఉపాధ్యక్షులు అమృత్, భాస్కర్, శ్రవణ్‌కుమార్, లక్ష్మారెడ్డి, దశరథ్, వకుళాదేవిలు పాల్గొన్నారు.

5 నుంచి తెలుగు దస్తూరి పోటీలు.. ప్రభుత్వ, జడ్పీ, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలల్లో చదివే 6, 7 తరగతుల విద్యార్థులకు మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో తెలుగు దస్తూరి పోటీలు నిర్వహిస్తామని జిల్లా విద్యాధికారిణి విజయకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 5న ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు మండల స్థాయిల్లో, 8న ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్ డివిజన్‌స్థాయిల్లో, 10న మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 గంటల వరకు జిల్లా సైన్స్ కేంద్రంలో జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.



కేక్ కోస్తున్న జిల్లా కోర్టు న్యాయమూర్తి సాయికల్యాణ్ చక్రవర్తి, చిత్రంలో న్యాయమూర్తులు లక్ష్మికామేశ్వరి, భువనేశ్వరి, రజనీ, భవాని, దేవి మానస



రెవెన్యూ ఉద్యోగుల సంఘం దైనందనిని ఆవిష్కరిస్తున్న పాలనాధికారి మాణిక్కరాజ్



ఎస్పీ కార్యాలయంలో కేక్ కోస్తున్న జిల్లా ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలో నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. జిల్లా కోర్టు న్యాయమూర్తి సాయికల్యాణ్ చక్రవర్తి కేక్ కోసి సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అత్యధికంగా కోర్టులలో కేసుల పరిష్కారం కోసం సమన్వయంతో పని చేయాలని కోరారు. ప్రజలకు సత్వరమే న్యాయ సలహాలు అందించేలా కృషి చేయాని సూచించారు. లోక్ అదాలత్‌లలో అత్యధికంగా కేసులు రాజీ చేసేలా చూడాలన్నారు. వికలాంగులకు, అనాథలకు ఉచితంగా న్యాయసేవలు అందిస్తామని వీటిపై ప్రజల్లో చైతన్యం చేయాలని కోరారు. గతేడాది స్ఫూర్తితో ఈ ఏడాదిలో సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కోర్టు న్యాయమూర్తులు లక్ష్మి కామేశ్వరి, భువనేశ్వరి, రజని, శ్యాంశ్రీ, దేవీ మానస, ఎం. భవాని, మహేశ్‌నాథ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. వీరన్న పాటిల్, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రాజు వర్మ, సంయుక్త కార్యదర్శి అనిల్ పాటిల్, సభ్యులు దయాకర్‌రెడ్డి, శివకుమార్, నీలిమ, గోవర్ధన్‌రావు, నిజామోద్దీన్, సుధాకర్ గౌడ్, మాధవిలు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో.. జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. ఎస్పీ కార్యాలయంలో పని చేసే ఉద్యోగుల ఆధ్వర్యంలో ఎస్పీ కేక్ కోశారు. సంబరాలు జరుపుకున్నారు. గతేడాది స్ఫూర్తితోనే ఈ ఏడాదిలో సేవలు అందించాలని ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో కార్యాలయం ఏవో షేక్ హైదర్, డీపీవో జిల్లా అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి సలీం, సంయుక్త కార్యదర్శి సంతోష్ సింగ్, ఉద్యోగ సంఘం నాయకులు వాల్యానాయక్, సౌజన్య, కార్యాలయం పర్యవేక్షకులు సిరాజుద్దీన్, ఎస్‌బీ ఎస్సై దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

పరిపాలన కార్యాలయంలో...

సంగారెడ్డి టౌన్: పరిపాలన కార్యాలయం మంగళవారం నూతన సంవత్సర వేడుకలతో సందడిగా మారింది. పాలనాధికారి మాణిక్యరాజ్‌ను వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాలనాధికారి, సంయుక్త పాలనాధికారులను కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన దైనందనిని పాలనాధికారి మాణిక్యరాజ్, సంయుక్త పాలనాధికారి వెంకటేశ్వర్లు, శిక్షణ కలెక్టర్ జితేష్ పాటిల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వై. శివప్రసాద్, కార్యదర్శి రాములు, కోశాధికారి గోపాల్, సహాధ్యక్షులు షఫీ, నాయకులు విజయ్‌కుమార్, వినయ్‌కుమార్, వరప్రసాద్, శ్రీనివాస్, వీరేషం, బాల్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఖజానా కార్యాలయంలో.. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పరిపాలన కార్యాలయంలోని జిల్లా ఖజానా కార్యాలయంలో తెలంగాణ ట్రెజరీ(ఎన్‌జీవో) ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు కేకు కోశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, సంఘం నాయకులు బాల్‌రాజు, జగన్, వెంకట్‌రెడ్డి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పంచాయతీ కార్యాలయంలో.. జిల్లా పంచాయతీ కార్యాలయంలోనూ నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. కార్యాలయ సిబ్బంది జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లుకు పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో లక్ష్యాలను అదిగమించేందుకు సమష్టిగా కృషిచేయాలని పిలుపునిచ్చారు.

పటాన్‌చెరు

టీయూపీఎస్ ప్రధాన కార్యదర్శిగా కళావతి

ఐడీఏ బొల్లారం, జిన్నారం, న్యూస్‌టుడే: ఐడీఏ బొల్లారం తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శిగా సీ కళావతిని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనంపల్లి కమల్ నియామకపత్రాన్ని మంగళవారం అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రమీల, నాయకులు నగేశ్, సోమేశ్ పాల్గొన్నారు.

ప్రయాణం ఎంత కష్టం!



అవుటర్ రహదారికి అడ్డంగా భారీ వాహనం




నాగుల్లమ్మ ఆలయం వద్ద బారులు దీరిన వాహనాలు



జాతీయరహదారి పైకి రక్షణ కవచం

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: పటాన్‌చెరు, రామచంద్రాపురం మండల పట్టణ రహదారులపై నియంత్రికలు లేకపోవడంతో వాహనాలు అడ్డదిడ్డంగా ప్రయాణాలు చేస్తున్నాయి. ముత్తంగి అవుటర్ రహదారి వద్ద భారీ వాహనాలు నడుపుతున్న సమయంలో కొద్ది సమయం పాటు నిలుపుతున్నారు. ఎక్కడ నిలపాలో చెప్పేవారు లేకపోవడంతో అవుటర్ పైకి వెళ్లే రహదారికి అడ్డంగా నిలుపుతున్నారు. దీనితో తరచూ వాహనాల వేగం తగ్గడమే కాకుండా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కావడం వల్ల స్థానిక పరిస్థితులు వారికి అర్థం కావడం లేదు. ఆయా ప్రాంతాల్లో ఎటువంటి నియంత్రికలు లేకపోవడం ప్రధాన లోపంగా కనిపిస్తోంది. పోలీసులు తగుచర్యలు చేపడితే మేలు. రామచంద్రాపురం నాగుల్లమ్మ ఆలయం వద్ద తరచూ ట్రాఫిక్ నిలుస్తోంది. ఉదయం సమయంలో వాహనాలు నిదానంగా కదులుతున్నాయి. ఇటీవల ఆలయం వద్ద జాతీయరహదారి కింది భాగంలో బాక్స్‌కల్వర్టు నిర్మాణం చేశారు. దానికి అనుబంధంగా ఉన్న నాగుల్లమ్మ ఆలయానికి ఎటువంటి ప్రమాదాలు జరగ కూడదన్న కారణంగా రక్షణ ఏర్పాట్లు చేశారు. అది జాతీయరహదారి పైకి వచ్చింది. ఫలితంగా రహదారి ఇరుకుగా మారింది. వాహనాల రాకపోకలకు తీవ్రమైన అంతరాయం ఏర్పడుతోంది. ఉదయం రద్దీ ఎక్కువగా ఉండి వేగంగా ప్రయాణం లేని పరిస్థితులు ఉన్నాయి. కిలోమీటరు దూరం వరకు వాహనాలు నిలిచిపోతున్నాయి. ఆలయం వద్ద నియంత్రిక ఏర్పాటు చేస్తే ప్రయోజనాలు ఉంటాయని స్థానికులు చెప్పారు.

హలో ఈనాడు



పటాన్‌చెరు	: 8008573228
పటాన్‌చెరు అర్బన్	: 8008573229
రామచంద్రాపురం	: 7093981590
జిన్నారం	: 8008573231
గుమ్మడిదల	: 8008573232
అమీన్‌పూర్	: 7993300558

పటాన్‌చెరు అర్బన్:

సమస్య: పటాన్‌చెరు ఆల్విన్‌కాలనీలో తేనెటీగల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం.

–డీవీఎల్ నర్సింహారావు

సమాధానం: వాటిని నివారించేలా చర్యలు తీసుకుంటాం.

–రంజిత్, వెటర్నరీ అధికారి

సమస్య: పటాన్‌చెరులోని ఓ వెంచర్‌లో బహిరంగంగా మద్యం తాగడంతో ఈ రహదారిలో ప్రయాణం కష్టంగా మారింది. **–భరణి, పటాన్‌చెరు**

సమాధానం: బహిరంగంగా మద్యం తాగినా ఇతరులకు ఇబ్బంది కల్గించినా చర్యలు తీసుకుంటాం.

–ప్రభాకర్, సీఐ

సమస్య: పటాన్‌చెరు వేంకటేశ్వరాకాలనీలో కుక్కల బెడతో ఇబ్బందులు పడుతున్నాం.

–నారాయణ, వెంకటేశ్వర కాలనీ

సమాధానం: వాటిని పట్టించేలా చర్యలు తీసుకుంటాం.

–రంజిత్, వెటర్నరీ అధికారి

ఎంఎంటీఎస్ వేళలు



పటాన్‌చెరు అర్బన్ : (ఆదివారం రోజు వేళల్లో మార్పులు తప్పనిసరి)

లింగంపల్లి నుంచి ఫలక్‌నూమా: 4.25, 5.55, 6.30, 7.05, 7.45, 8.23, 9.00, 9.25, 10.05, 10.45, 11.30, 12.00, 12.40, 13.10, 13.20, 14.30, 14.50, 15.45, 16.08, 16.25, 17.05, 17.35, 18.10, 18.35, 19.15, 19.38, 20.20, 20.45, 21.10, 21.45, 22.25 (చివరిది సికింద్రాబాద్ వరకూ మాత్రమే)

లింగంపల్లి నుంచి హైదరాబాద్ : 5.25, 5.50, 6.38, 7.20, 8.00, 8.43, 9.19, 9.55, 10.29, 11.05, 11.48, 12.30, 13.05, 15.00, 16.13, 17.15, 18.09, 18.40, 19.01, 19.55, 21.00, 21.55, 22.45

తవ్వకాలతో తప్పని ఇబ్బందులు



పైపులైన్ లీకేజీ

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే : రామచంద్రాపురం మండలం బండ్లగూడ గ్రామ పరిధిలోని పరిశ్రమల ప్రాంతాల్లో రహదారులకు ఇరువైపులా అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారని ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమల్ ఆరోపించారు. బాలాజీనగర్, నేతాజీనగర్ కాలనీలకు సంబంధించిన పైపులైన్ ధ్వంసం అయిందని వివరించారు. ఇందుకు సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పథకాల అమలుకు సహకరించాలి

జిన్నారం: ప్రభుత్వ పథకాలు సద్వినియోగం అయ్యేలా ప్రతి ఒక్కరూ.. సహకరించాలని ఎంపీపీ కె రవీందర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం తన ఛాంబర్‌లో ఎంపీడీవో సుమతితో కలిసి పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణంలో మండలం శత శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. ఎక్కడైనా ఒకటి రెండు ఉంటే పూర్తి చేయాలని సూచించారు. రెండు మూడు రోజుల్లో ఓడీఎఫ్ మండలంగా అధికారిక ప్రకటన వస్తుందని తెలిపారు. నిర్మించిన ప్రతి మరుగుదొడ్డి వినియోగించుకునేలా చైతన్య పరచాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం ఏపీవో గురుపాదం పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షా సమావేశం

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పటాన్‌చెరులో పడి వెలిగిస్తున్న స్వాములు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు సాయిరాం కాలనీలో అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. మహిపాల్‌రెడ్డి నివాసంలో అయ్యప్పస్వామికి మండపం ఏర్పాటు చేసి అందంగా పూలతో అలంకరించారు. ఉదయం నుంచి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం మహాపడి పూజ నిర్వహించారు. స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పాల్గొన్నారు.

దాచారం వాసులకు పూర్తి స్థాయిలో సాయం

జిన్నారం: దాచారం వాసులకు పూర్తి స్థాయిలో సాయం అందించి తీరుతామని ఎంపీపీ కె రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిన్నారం మండలం కిష్టాయపల్లి శివారులోని 166 సర్వే నంబరులో పునరావాస ప్రాంతంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ భవన నిర్మాణాన్ని జడ్పీటీసీ కె ప్రభాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దాచారం గ్రామస్థులకు పూర్తి స్థాయి పునరావాసం కోసం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ నిర్వాహకులకు గుడ్లు, లబ్ధిదారులకు బాలామృతం కిట్లు అందించారు. పులిగిల్ల ఫౌండేషన్ తరుపున ఛైర్మన్ ప్రకాశంచారి కేంద్రానికి ఫర్నీచర్ అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జె సుమతి, సర్పంచి జ్యోతి, మాజీ సర్పంచులు ప్రకాశంచారి, నీరుడి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీలు

కూరగాయల ధరలు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: దోసకాయ రూ 40, దొండకాయ 20, బంగాళదుంప 20, చామదుంప 30, టమాట 08, బెంగళూరువంకాయ 25, వంకాయ 20, తెల్లవంకాయ 20, క్యాబేజి(ఒకటి) 15, క్యాలిఫ్లవర్(ఒకటి) 20, గోకరకాయ 40, క్యాప్సికం 50, పచ్చిమిర్చి 30, బెండకాయ 40, కాకరకాయ 30, చిక్కుడుకాయ 50, బీరకాయ 45, కీర 30, క్యారెట్ 40, బొబ్బరికాయ 15, బీన్స్ 40, సొరకాయ 10, బీట్‌రూట్ 40, నిమ్మకాయలు(5) రూ.10, మునగకాడలు(2) రూ.20

సమన్వయంతో అభివృద్ధి



బండ్లగూడలో గ్రామసభ

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే : కలిసిమెలిసి ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుందని సర్పంచి జయమ్మ అన్నారు. ఈ మేరకు మంగళవారం రామచంద్రాపురం మండలం బండ్లగూడ, కొల్లూరు గ్రామాల్లో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామస్థులు సహకారం చేసినప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు పుష్కలంగా చేపట్టే అవకాశాలు ఉన్నాయని వివరించారు.

రెండు గ్రామాల్లో ఉపసర్పంచి ఎన్నిక

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: పటాన్‌చెరు మండలం క్యాసారం, ఇస్నాపూర్ గ్రామాల్లో ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. క్యాసారంలో వార్డు సభ్యుడి ఎన్నిక నిర్వహించడం ద్వారా ఉప ఎన్నిక నిర్వహణ ఉంటుందని ఎంపీడీఓ అనంతరెడ్డి చెప్పారు. ఇస్నాపూర్ విషయంలో వార్డుసభ్యుల మెజారిటీ ఆధారంగా ఉప ఎన్నిక జరుగుతుందని చెప్పారు. ఇందుకు సంబంధించిన ప్రకటన జారీ చేయాల్సి ఉందని చెప్పారు.

మల్లన్న సాగర్ నీరు ఇవ్వాలి

జిన్నారం: మల్లన్న సాగర్‌తో జిల్లాలోని అన్ని ప్రాంతాలకు నీళ్లు వెళ్లేలా ఏర్పాట్లు జరుగుతున్నా అందులో జిన్నారం మండలం లేకపోవటం ఆందోళన కలిగిస్తుందని మండల ప్రజలు అంటున్నారు. సమస్యపై అధికార పక్షం నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. లేకుంటే సాగు, తాగునీటి ఇబ్బంది కలుగుతుందని వెంటనే మండలానికి నీళ్లు వచ్చేలా ఒత్తిడి తేవాలని కోరుతున్నారు.

పటాన్‌చెరు

ఈఎస్ఐ, పీఎఫ్ అమలుపై విచారణ

జిన్నారం: పారిశ్రామికవాడలలో కార్మిక చట్టాలు అమలు కావటం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా చట్ట ప్రకారం ఇవ్వాల్సిన ఈఎస్ఐ, పీఎఫ్ అమలుల్లోనూ నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపనలు ఉన్నాయి. దీంతో కార్మికులు, వారి కుటుంబాలు నష్టపోతున్నాయని చెప్పారు. సమస్యను కార్మిక శాఖ, పీఎఫ్ విభాగాల అధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

క్రీడల్లో రాణించడం గొప్ప విషయం: ఎమ్మెల్యే

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: వయసుతో సంబంధం లేకుండా క్రీడల్లో పాల్గొనడం మంచి విషయం అని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రీడాకారులకు క్రీడాదుస్తులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచి కార్యక్రమాలు చేసేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. విద్యార్థులు జాతీయస్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈనెల 4,5 తేదీల్లో మంచిర్యాలలో జరిగే పోటీల్లో తెలంగాణ గెలుపొంది తెలంగాణ ప్రతిష్ఠను పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రెసిడెంట్ ఇక్బాల్, జనరల్‌సెక్రటరీ సామ్యూల్, శంకర్, బాలయ్య, పద్మిని, అజీమ్, కరుణాకర్, రాములు, పీసీఎస్‌రావు పాల్గొన్నారు.



క్రీడా దుస్తులు అందించిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఆర్టీయూ మహిళా నాయకులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయకమ్మ, వనజ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన తెల్లాపూర్ వాసులు



గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే ఉమ్మడి రాష్ట్రాలకు చెందిన గవర్నర్‌ను రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ గ్రామస్థులు కలిసి నూతన ఏడాది శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు పుష్పగుచ్ఛం అందజేశారు. తెరాస విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు చెన్నారెడ్డి కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

పల్లె వినతులు

గుమ్మడిదల, న్యూస్‌టుడే:

★ గుమ్మడిదలలో నీటి సరఫరాలో పర్యవేక్షణ లేకపోవడంతో తాగునీరు వృథా అవుతోంది. నేరుగా పంపింగ్ ఉన్న ప్రాంతాలలో నీరు విద్యుత్తు ఉన్నంత సేపు మోటారు నడవడం వలన మురుగు కాలువల వెంట నీరు పోతోంది. నిరంతర పంపింగ్ ఉన్న ప్రాంతాల్లో ఉదయం, సాయంత్రం సమయసూచిక ఏర్పాటు చేస్తే నీటి వృథాను అరికట్టినట్లవుతోంది.

★ కానుకుంట పంచాయతీ రాంరెడ్డిబావికి నేటికీ రోడ్డు మార్గం లేదు. పంచాయతీకి దూరంలో ఉన్న ఈ గ్రామానికి బీటీ రోడ్డుకు గ్రామస్థులు ఎన్ని మార్లు వినతులు ఇచ్చినా పట్టించుకున్న దాఖలాలు లేవు. రోడ్డు మార్గం సరిగ్గా లేకపోవడంతో వర్షాకాలం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు.


★ బొంతపల్లి, దోమడుగు గ్రామాల పరిధిలో నిర్వహించే ఆదివారం సంతను రోడ్డు పక్కన పెడుతున్నారు. దీంతో రాకపోకలకు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం వచ్చిందంటే బొంతపల్లికమాన్‌కు వచ్చే పటాన్‌చెరు బస్సు దూర ప్రాంతంలో నిలబెట్టల్సి వస్తోంది. సంతను మరో చోటికి మారిస్తే ఇబ్బందులు తొలగుతాయి.

★ నల్లవల్లిలో పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉంది. గ్రామంలో మురుగు కాలువలు తీయకపోవడంతో బస్తీ వాసులు మురుగు నీటితో ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని బస్తీలలో నీరు రోడ్డుపై పారుతోంది. ఈ విషయంలో బస్తీ వాసులు పంచాయతీకి ఎన్ని మార్లు తెలిపిన ఫలితం లేకపోవడంతో తిప్పలు తప్పడం లేదు.

★ బొంతపల్లి పంచాయతీ వీరభద్రనగర్ కాలనీలో అంతర్గత రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. కాలనీలో అంతర్గత మురుగు కాలువల నిర్మాణం, ఇతర పనులకు రోడ్డును తవ్వి పనులు చేయడంతో సీసీ రోడ్డు మట్టి రోడ్డుగా మారిపోయింది. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఉపాధ్యాయ సంఘం కాలసూచిక ఆవిష్కరణ

గుమ్మడిదల: గుమ్మడిదలలో టీపీటీఎఫ్ కాలసూచికను రాష్ట్ర కౌన్సిలర్ రాజారెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం గుమ్మడిదల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించిన తర్వాత రాజారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను అభద్రత భావానికి గురిచేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేయలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేయకపోవడంతో విద్యావ్యవస్థపై ప్రభావం చూపుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాజీయా తబస్సుం, మండల టీపీటీఎఫ్ అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి సామ్యు నాయక్, ఉపాధ్యాక్షులు దామోదర్, ప్రతినిధులు సత్యనారాయణ, రాంరెడ్డి, సరిత పాల్గొన్నారు.



ఆవిష్కరిస్తున్న సంఘం రాష్ట్ర కౌన్సిలర్

సాగులో ప్రాథమిక దశ నుంచే జాగ్రత్తలు

మాధవరం, జిన్నారం: పంట సాగులో రైతులు ప్రాథమిక దశ నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే అధిక దిగుబడులు సాధ్యమని ఆత్మ కమిటీ ఛైర్మన్ గడీల కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం జిన్నారం మండలం మాధవరంలో ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త శ్రీనివాస్ పలు సూచనలు చేశారు. దోమపోటు, కాండం తొలుచుపురుగు వంటి వాటిని ఎలా నియంత్రించాలో వివరించారు. మండల వ్యవసాయాధికారి సాల్మాన్ నాయక్ మాట్లాడుతూ.. పొలంబడి కింద ఆరు శిక్షణా తరగతులు ఉంటాయని మొదటి అవగాహన పూర్తి అయిందని తెలిపారు. ప్రతి రైతు శాస్త్రవేత్తల, వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి సురేందర్‌గౌడ్, ఉపసర్పంచి ఆంజనేయులు, ఏఈవో మనోజ, బీటీఎం అహ్మద్, ఏటీఎం మీనా తదితరులు పాల్గొన్నారు.



మాధవరంలో పొలంబడి

వైకాపాలో చేరికలు

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: పటాన్‌చెరు మండలం నందిగామ, పటాన్‌చెరు గ్రామాలకు చెందిన యువకులు వైకాపాలో చేరారు. ఈ మేరకు మంగళవారం నియోజకవర్గ కన్వీనర్ చంద్రశేఖర్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హరినాథరెడ్డి, హిమకాంతరెడ్డి, గౌతమ్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



అనంతసాగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న టీ-మాస్ సభ్యులు

అనంతసాగర్, కొండాపూర్: గ్రామ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీ-మాస్ జిల్లా స్టీరింగ్‌కమిటీ సభ్యులు యాదగిరి ఆరోపించారు. మంగళవారం మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో ఇంటింటా తిరిగి సమస్యలపై సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైయాయన్నారు. రెండుపడకల ఇళ్లు, దళితులకు మూడెకరాల భూపంపిణీ చేయడం లేదన్నారు. గ్రామాల్లో వీధిదీపాలు ఏర్పాటు చేయకపోవడం, మురుగుకాల్వలు, సీసీ రహదారులు పూర్తి స్థాయిలో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామచందర్, అధ్యక్షులు అసీఫ్‌అలీ, నేతలు రాజయ్య, బాబురావు, ప్రవీన్, వెంకన్న, అమృతమ్మ, లక్ష్మి, పాపమ్మ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మద్దతుధర కల్పించాలి

మందాపూర్, (కొండాపూర్): రైతులు పండించిన పంటకు మద్దతుధర లేక ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ ఐకాస జిల్లా కన్వీనర్ బీరయ్యయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం రైతు అధ్యయన యాత్ర మందాపూర్ గ్రామంలో టీఐకాస ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. టీఐకాస డివిజన్ కన్వీనర్ తుల్జారెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడి రాని పరిస్థితి ఉందన్నారు. అనంతరం గ్రామ రైతు కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గోపాల్, ఉపాధ్యక్షులుగా శాంతయ్య, జానయ్య, ప్రధాన కార్యదర్శిలుగా లాలయ్య, సిద్ధయ్య, ప్రచార కార్యదర్శిలుగా రాములు, పద్మమ్మను ఎన్నుకున్నారు. సదస్సులో మండల కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



మందాపూర్‌లో రైతు అధ్యయన యాత్రలో పాల్గొన్న నేతలు, రైతులు

వ్యాధులపై అప్రమత్తత అవసరం

పెద్దశంకరంపేట, న్యూస్‌టుడే: వ్యాధుల బారిన పడకుండా గ్రామాల్లో అందరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎంపీపీ సంగమేశ్వర్ సూచించారు. మంగళవారం పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అసంక్రమిత వ్యాధులపై నిర్వహించిన అవగాహన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వాధ్యుల బారిన పడ్డవారు వైద్యుల సూచనలు పాటిస్తే ఆరోగ్యంగా జీవించొచ్చన్నారు. సమావేశంలో సర్పంచ్‌లు విజయరామరాజు, కిషన్‌రావు, ఎంపీటీసీ సభ్యులు సుభాష్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

దౌర్జన్యం చేసిన వ్యక్తులకు రిమాండ్

కంగ్టి: ఇతరుల ఇంట్లో అక్రమంగా చొరబడి దౌర్జన్యం చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు కంగ్టి ఎస్ఐ రాజు తెలిపారు. తుర్కవడగామకు చెందిన బల్చుకూరి శాంతమ్మ తన ఇంట్లో ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన బల్చుకూరి అశోక్, అంజన్న, గోపాల్ ఇంట్లోకి చొరబడి భార్యాభర్తలపై కర్రలతో దాడి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పాఠశాలను సందర్శించిన అధికారులు

మద్దికుంట, సదాశివపేట, న్యూస్‌టుడే: మద్దికుంట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం విద్యాశాఖ అధికారులు కె.విజయకుమార్, గణేష్‌రావు సందర్శించారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ప్రధానోపాధ్యాయులు రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

వెంకటాపూర్, సదాశివపేట: సోమవారం రాత్రి విద్యుదాఘాతంతో వ్యక్తి మరణించారు. సదాశివపేట సీఐ సురేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కూరగాయల నర్సింలు(33) రాత్రి మోటార్ సైకిల్‌పై బండ్లబాటన సదాశివపేట పట్టణానికి వస్తున్నారు. పట్టణ శివారులో విద్యుత్తు తీగలు తెగిపడి ఉన్నాయి. వాటిని గమనించకుండా వెళ్లడంతో విద్యుదాఘాతానికి గురై మరణించాడన్నారు. మృతుడికి భార్య జ్యోతి ముగ్గురు పిల్లలు ఉన్నారన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మరణించిన మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటామని ట్రాన్స్‌కో ఏడీ శ్రవణ్‌కుమార్ తెలిపారు.

నల్లపోచమ్మ కాలసూచిక విడుదల



నల్లపోచమ్మ ఆలయ కాలమానిని ఆవిష్కరిస్తూ..

కౌడిపల్లి: జిల్లాలో ప్రముఖ ఆలయంగా వెలుగొందుతున్న కౌడిపల్లి మండలం తునికి గ్రామ శివారులో వెలిసిన నల్లపోచమ్మ ఆలయానికి సంబంధించిన 2018 కాలసూచిక మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కమిటీ ఛైర్మన్ చల్లా మల్లేశం, ధర్మకర్తలు నారాయణరెడ్డి, రమేశ్‌గుప్త, లింగంగౌడ్, కృష్ణగౌడ్, సంజీవ్, ఉమారాణి, వైస్ ఎంపీపీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మోతీమాత జాతర

అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

జహీరాబాద్ అర్బన్: మోతీమాత సల్లంగ జూడమ్మ అంటూ బంజారా భక్తులు కుల దైవాన్ని వేడుకున్నారు. మొగడంపల్లి మండలం ఉప్పర్‌పల్లితండాలో మంగళవారం నిర్వహించిన మోతీమాత జాతర మంగళవారం జనసంద్రాన్ని తలపించింది. ఆలయంలో కొలువైన దేవతామూర్తులను కొలుస్తూ, కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారికి భక్తులు సంప్రదాయ వంటకాలతో నైవేద్యం సమర్పించారు. జాతరలో రెండో రోజు ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చారు. సుమారుగా లక్షకు పైగా భక్తులు తరలివచ్చినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆలయ పరిసరాల్లో చుట్టూ కిలో మీటరు మేర గుడారాలు ఏర్పాటు చేసుకుని సంబరాలు చేసుకున్నారు.

వెల్లివిరిసిన సంప్రదాయం...

జాతరలో బంజారా సంప్రదాయం వెల్లి విరిసింది. అమ్మవారి హారతి కార్యక్రమంలో మహిళలు ఆలపించిన సంప్రదాయ గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించేందుకు భక్తులు కాషాయ జెండాలతో తరలివచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్



మోతీమాతకు హారతినిస్తున్న ఎమ్మెల్యే గీతారెడ్డి

జాతరలో ప్రముఖులు...

జాతరలో ఎమ్మెల్యే గీతారెడ్డి, ఎమ్మెల్సీలు మహమ్మద్ ఫరీదుద్దీన్, రాములునాయక్, కర్ణాటక రాష్ట్రంలోని చించోళి ఎమ్మెల్యే ఉమేష్‌లాల్ జాదవ్ హాజరయ్యారు. మోతీమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువా, పూలమాలతో సన్మానించి అమ్మవారి జ్ఞాపికలను అందజేశారు. ఎమ్మెల్సీ రాములునాయక్, ఫరీదుద్దీన్ మాట్లాడుతూ.. జాతరకు మంత్రి హరీశ్‌రావు చొరవతో దేవాదాయ శాఖ తరఫున రూ.5 లక్షలు మంజూరైనట్లు వివరించారు. ఆలయ పరిసరాల్లో రూ. 1.10 కోట్లతో బంజారా భవన్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.



జాతరకు తరలివస్తున్న భక్తులు



బ్లాక్ డే ప్రదర్శిస్తున్న ఐఎంఎ సంఘం సభ్యులు

ఐఎంఎ ఆధ్వర్యంలో నిరసన దినం

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఎ) ఆధ్వర్యంలో నిరసన దినం(బ్లాక్ డే) చేపట్టారు. పట్టణంలో మంగళవారం ఆ సంఘం వైద్యులు కొద్దిసేపు విధులు బహిష్కరించారు. నల్లబ్యాడ్జీలు ధరించి బ్యానర్‌తో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఎ సంఘం అధ్యక్షురాలు జయనిర్మల, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం అమలులో ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్న నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఈ బిల్లు వల్ల వైద్య వృత్తిపై అవగాహన లేని ఇతరులకు చోటు కల్పించడానికి ఆస్కారం ఉంటుందని ఆరోపించారు. తద్వారా ప్రజారోగ్యం కుంటుపడుతుందని వాపోయారు. ప్రైవేయిట్ వైద్య కళాశాలలో 60 శాతం ఫీజు పెంచుకునే అవకాశం కల్పించడం తగదన్నారు. దీంతో వైద్య వృత్తి వ్యాపారంగా మారుతోందని, విద్యా, వైద్య ప్రమాణాలు మరింత క్షీణిస్తాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయుర్వేద, హోమియోపతి, విద్యార్థులకు ఏడాదిపాటే బ్రిడ్జి కోర్సు నిర్వహించి అల్లోపతి వైద్యం చేయడానికి అవకాశం ఇవ్వడం వల్ల వైద్య ప్రమాణాలు దెబ్బతింటున్నాయన్నారు. గతంలో ఉన్న ఎంసీఐ లోపాలను సరిచేసి కొత్త చట్టం తేవాలని డిమాండ్ చేస్తున్నట్టు వివరించారు. ఈ నిరసనలో ఐఎంఎ మాజీ అధ్యక్షులు శ్రీధర్, మధుకర్ రెడ్డి, ఐఎంఎ కోశాధికారి వైద్యులు స్వామిదాస్, ఉపాధ్యక్షులు చక్రపాణి, వైద్యులు కొత్తపల్లి అపర్ణ, ఉషాకిరణ్, జ్యోతిర్మయి, మల్లిక, బాలుమహేంద్రనాయక్, చంద్రశేఖర్, లక్ష్మినారాయణ, జ్యోతి, సోహేబ్, మాణిక్‌రాజ్ పాల్గొన్నారు.

వనదుర్గా మాతకు వేడుకగా పల్లకి సేవ



పల్లకీ సేవలో వనదుర్గ

పాపన్నపేట, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గమ్మకు మంగళవారం ప్రత్యేక పూజలు చేపట్టిన అనంతరం సాయంత్రం వేళ అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు చేపట్టి ప్రతి పౌర్ణమి రోజు నిర్వహించే అమ్మవారి పల్లకీ సేవా కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగిన కార్యక్రమంలో భక్తులు, ఆలయ పాలకమండలి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పర్వతారోహణకు విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు నవీన్‌కుమార్, నర్సాగౌడ్, ఫానవాజ్ మతిన్‌లు అఖిల భారత స్థాయి సాహసోపేత పర్వతారోహణం శిబిరానికి ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డా.పీవీ. నరసింహం తెలిపారు. నేటినుంచి 14వ తేదీ వరకు అసోం రాష్ట్రంలో డిబ్రూగర్ పట్టణంలో జరిగే పర్వతారోహణ శిబిరంలో వారు పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ మనోజ్‌కుమార్, అధ్యాపకులు గణపతి తదితరులు అభినందించారు.

సత్కార్యాలతోనే సత్ఫలితాలు



కాలమానిని ఆవిష్కరిస్తున్న మాధవానంద సరస్వతి స్వామి

నర్సాపూర్ రూరల్: దేవుడిని పూజించడంతో పాటు సత్కార్యాలు చేస్తేనే మనకు మంచి జరుగుతుందని, సత్ఫలితాలు వస్తాయని తొగుట-రాంపూర్ ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ప్రబోధించారు. మంగళవారం నర్సాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో కేతకి భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో ఉత్సవాలు జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న స్వామిజీ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి సంబంధించిన కాలమానిని ఆవిష్కరించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రవచనాలు చేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సైతం ఆలయాన్ని దర్శించుకున్నారు. మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డి, పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్‌లు సైతం దైవదర్శనం చేసుకున్నారు. అంతకుముందు ఆలయంలో సత్యనారాయణ వ్రత పూజలు జరిగాయి. పాచిబండ్ల ప్రదర్శన కార్యక్రమం సాగింది. హరిప్రసాద్‌శర్మ, హరిచరణ్‌శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగాయి. ఆలయ నిర్వాహకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రాగౌడ్, తెరాస నాయకులు అశోక్‌గౌడ్, చంద్రశేఖర్, మల్లేష్‌యాదవ్, హబీబ్‌ఖాన్, రాకేష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు, నర్సాపూర్ సర్పంచి రమణారావు, ఆంజనేయులుగౌడ్, నర్సింలు, శ్రీనివాస్‌గుప్త, మల్లేష్, రాజేష్ తదితరులు ఉన్నారు.

భారతి హొళికెరి బదిలీ..

సంగారెడ్డి పాలనాధికారికి అదనపు బాధ్యతలు

ఈనాడు డిజిటల్, మెదక్ -న్యూస్‌టుడే, మెదక్

మెదక్ జిల్లా పాలనాధికారి భారతి హొళికెరి బదిలీ అయ్యారు. ఇకపై ఆమె హైదరాబాద్ నగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) అదనపు కమిషర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఈ మేరకు మంగళవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర స్థాయిలో ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా జిల్లా పాలనాధికారికి స్థానచలనంతో హైదరాబాద్‌కు వెళ్లనున్నారు. 2016, అక్టోబరు 11న కొత్త జిల్లాగా ఏర్పాటైన మెదక్ జిల్లాకు పాలనాధికారిగా భారతి నియమితులయ్యారు. హైదరాబాద్ జిల్లా సంయుక్త పాలనాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న ఆమె పదోన్నతిపై మెదక్‌కు వచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకాక ముందు కొంతకాలం మెదక్ కేంద్రంగా సబ్ కలెక్టర్‌గా పనిచేశారు. కొత్త జిల్లాలో సుమారు 14 నెలలపాటు పనిచేసిన ఆమె ప్రభుత్వ పథకాల అమలులో తనదైన ముద్ర చూపించారు. ముఖ్యంగా స్వచ్ఛత విషయంలో జిల్లాను ఆదర్శంగా నిలిపినందుకు జాతీయస్థాయి స్వచ్ఛ పురస్కారాన్ని అందుకున్నారు. ఇటీవలే బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా మార్చడంలో అధికార యంత్రాంగంతో కలిసి తనదైన కృషి చేశారు. రాష్ట్రస్థాయిలో ఎక్కడా లేని విధంగా విద్య, ఆరోగ్యం, వ్యవసాయంలో వినూత్న విధానాలను రూపొందించి అమలు చేశారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు అంకుర బోధన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్యనేస్తం, సేంద్రియ సాగులో మార్పుల దిశగా అమృత ఫలం లాంటి కార్యక్రమాలతో మన్ననలు పొందారు. గడిచిన కొన్నాళ్లుగా పాలనాధికారి బదిలీపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తాజాగా బదిలీ ఆదేశాలు రావడంతో జిల్లా పాలనాధికారిగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతల్ని సంగారెడ్డి జిల్లా పాలనాధికారి మాణిక్కరాజ్ నిర్వర్తించనున్నారు.

గీతకార్మికుల సంక్షేమానికి నిధులివ్వండి

కంగ్టి: రాష్ట్రంలోని కల్లుగీత కార్మికులు, గౌడ కులస్థులు సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.5 వేల కోట్ల నిధులు కేటాయించాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. కంగ్టిలో నిర్వహించిన గౌడ కులస్థుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గీత కార్మికుల ఉపాధి కోసం బ్యాంకుల్లో షరతుల్లేకుండా రుణాలు అందించాలని కోరారు. అదేవిధంగా ఈత, తాటి చెట్ల పెంపకం కోసం ఒక్కొక్కరికి అయిదు ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. మండలంలోని బీంరాలో గౌడ సంఘానికి ప్రభుత్వం రూ. 30 లక్షల రుణం మంజూరు చేసినప్పటికీ బ్యాంకు అధికారులు నిర్లక్ష్యంతో దానిని గ్రౌడింగ్ చేయడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మల్లేశంగౌడ్, చంద్రకాంత్‌గౌడ్, గణేష్‌గౌడ్, నర్సింహాగౌడ్, అంజాగౌడ్, అనీల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గీత కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి రమేష్‌గౌడ్

నిప్పంటించుకున్న వ్యక్తి మృతి

దుబ్బాక, న్యూస్‌టుడే: నిప్పంటించుకుని ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... దుబ్బాకకు చెందిన ఆస నర్సింలు(35) కారు డ్రైవర్‌గా చేస్తున్నారు. డిసెంబరు 31న ఇంట్లో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తీవ్ర గాయాల పాలైన నర్సింలును చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతిచెందాడు.

భూదస్త్రాల నవీకరణ పూర్తి

తుది నివేదిక విడుదల

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

సంగారెడ్డి జిల్లాలో భూ దస్త్రాల ప్రక్షాళన పూర్తయింది. ఈమేరకు జిల్లా యంత్రాంగం సమగ్ర వివరాలతో కూడిన తుది నివేదికను మంగళవారం విడుదల చేసింది. దీని ప్రకారం గణాంకాలు ఇలా ఉన్నాయి.

- ★ ప్రక్రియ పూర్తిచేసిన గ్రామాలు: 596
- ★ జిల్లా భౌగోళిక విస్తీర్ణం: 10,93,561.20 ఎకరాలు
- ★ పరిశీలించిన విస్తీర్ణం: 10,90,812.34 ఎకరాలు
- ★ స్పష్టత ఉన్న భూ విస్తీర్ణం: 10,57,991.14 ఎకరాలు
- ★ స్పష్టత లేని విస్తీర్ణం: 32,821.20 ఎకరాలు
- ★ పరిశీలించిన సర్వే సంఖ్యలు: 6,65,483
- ★ సరిగ్గా ఉన్నవి: 6,46,193
- ★ సమస్యలున్నవి: 19,290
- ★ ప్రక్షాళన ప్రారంభంలో ఉన్న ఖాతాలు: 3,77,978
- ★ ప్రక్షాళన తర్వాత ఖాతాలు: 3,63,448
- ★ సరిగ్గా ఉన్న ఖాతాలు: 3,48,339
- ★ సమస్యలున్న ఖాతాలు: 15,109

ఈ ప్రయాణం భద్రమేనా..!


బేడిలతో ఆటో కోసమిలా....

చేతులకు బేడిలు... పక్కనే ఇద్దరు ఎస్కార్టు పోలీసులు...! మంగళవారం సంగారెడ్డి కొత్తబస్టాండు లోపల నుంచి బయటకు వచ్చిన వీరు రోడ్డుపై కొద్దిసేపు ఆటో కోసం ఎదురు చూశారు. రిమాండ్ ఖైదీలుగా ఉన్న నేరస్తులను జైలు నుంచి ప్రత్యేక వాహనంలో కోర్టుకు తరలించాల్సి ఉండగా.. ఇలా బస్సులు, ఆటోలపై తీసుకెళ్తున్నారు. ఈ సమయంలో ఖైదీలు తప్పించుకుపోవడమో? లేదా ఇతర అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుంటే ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. - ఈనాడు, సంగారెడ్డి

మల్లెవాని కుంటలో కబ్జా గబ్బు

(మొదటిపేజీ తరువాయి) కుంట గరిష్ఠ నీటి నిల్వ స్థాయి(ఎఫ్‌టీఎల్)ని నిర్ధారిస్తూ నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్త సర్వే సైతం చేశారు. ఆ మేరకు హద్దులు చూపుతూ సిమెంటు కడీలను పాతారు. తాజాగా అవి కనిపించకుండా పోయాయి. వాటిని తొలగించి కుంటనూ మట్టితో నింపుతుండటం కనిపించింది. అలుగు కనుమరుగయ్యేలా దానిపైనా మట్టిని పోసేస్తున్నారు.

కాలువలే కీలకం

ఏ చెరువైనా, కుంటైనా జలకళను సంతరించుకోవాలంటే కట్టు కాలువ(ఫీడర్ ఛానల్) సరిగ్గా ఉండటమే అత్యంత కీలకం. వర్షాలు కురిసినప్పుడు ఎగువ భాగం నుంచి కుంటలోకి నీటిని తీసుకొచ్చే కాలువను పూర్తిగా ధ్వంసం చేస్తూ అడ్డంగా రోడ్లు వేస్తున్నారు. మిగతా కాలువల్లో మట్టి పోసి వాటిని ఇళ్ల స్థలాలుగా మార్చేస్తున్నారు. ఈ విషయాలను స్థానిక తహసీల్దారు శ్రీశైలం దృష్టికి తీసుకెళ్లగా... వీఆర్‌ఓ మాణయ్యను వెంటనే కుంట వద్దకు పంపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన వీఆర్‌ఓ నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ పనులు సాగుతున్నాయని స్పష్టం చేశారు. ఇదే వివరాలతో కూడిన నివేదికను తహసీల్దారుకు అందిస్తానన్నారు. ఇన్ని రోజులుగా పనులు జరుగుతుంటే ఎందుకు అడ్డుకోలేదని అడగ్గా... తాను ఇటువైపు ఎప్పుడూ రాలేదని చెప్పారు. మల్లేపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని ఈ వ్యవహారమంతా సాగుతుండటం గమనార్హం.


ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తూ పాతిన కడీలను తొలగించి పడేశారిలా

ఉల్లంఘిస్తే కఠిన చర్యలంటున్నారు

ఇక్కడ ఒక వెంచరు పనులు కొనసాగుతున్నాయి. వారికి అనుమతులు ఇచ్చేటప్పుడే ఫీడర్ ఛానల్ స్వరూపం దెబ్బతినకుండా ఆ మేరకు స్థలాన్ని వదిలి అభివృద్ధి పనులు చేయాలని సూచించినట్లు రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వ్యవహారాన్ని స్థానిక ఏఈ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా... నిబంధనలను అతిక్రమించి పనులు చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే రెవెన్యూ అధికారులతో కలిసి సంయుక్త పరిశీలన చేపడతామన్నారు. నీటి వనరులను పరిరక్షించేలా ఎంత మేరకు అధికారులు పనిచేస్తారనే విషయం తెలాలంటే కొన్ని రోజులు వేచిచూడాల్సిందే.

మూడు కాళ్లతో లేగదూడ జననం

రాయికోడ్, న్యూస్‌టుడే: జంతువులకు నాలుగు కాళ్లు ఉండటం సర్వ సాధారణం. ఇందుకు భిన్నంగా మూడు కాళ్లతో జన్మించిన లేగదూడ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. రాయికోడ్ మండలం కుస్నూర్ గ్రామానికి చెందిన రైతు ముంగి వెంకట్‌రెడ్డి ఇంట్లో ఆవుకు మంగళవారం మూడు కాళ్లతో ఉన్న లేగదూడ జన్మించింది. అది కింద పడకుండా నడుస్తుండటం మరో విశేషం. స్థానికులు లేగదూడను చూసి ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఈ విషయమై రాయికోడ్ పశువైద్యాధికారి హర్షవర్ధన్‌రెడ్డిని వివరణ కోరగా... జన్యులోపం కారణంగానే ఇలాంటివి అరుదుగా జరుగుతుంటాయని ఆయన పేర్కొన్నారు.


లేగదూడతో రైతు వెంకట్‌రెడ్డి

ఫలితమిచ్చిన పాలి'టెక్నిక్'

(మొదటిపేజీ తరువాయి) పాలిటెక్నిక్‌లాంటి సాంకేతిక విద్యను అందించే కోర్సుల్లో చేరే ప్రవేశపరీక్షలు రాయలేకపోతున్నారు. దీన్ని దృష్టిలోకి తీసుకున్న అధికారులు పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ప్రస్తుతం జిల్లాలోని ఎస్సీ హాస్టళ్లలో 518 మంది పదో తరగతి విద్యార్థులు వసతి పొందుతున్నారు. వీరిలో కొంతమందికైనా వేసవి సెలవుల్లో శిక్షణ ఇస్తే పాలిటెక్నిక్‌లో సీటు సాధిస్తే మేలు జరుగుతుందని భావిస్తున్నారు. పాలిటెక్నిక్ పూర్తయితే ఇంజినీరింగ్ చేయించే అవకాశాలు మెరుగువుతాయని, వారు సాంకేతిక నిపుణులుగా మారుతాయని ఆకాంక్షిస్తున్నారు.

విద్యార్థులకు ఎంతో ఉపయోగం


-సి.శ్రీధర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి



సంగారెడ్డిలో మేం నిరుడు పాలీసెట్‌కు ఉచిత శిక్షణ ఇచ్చాం. విషయాన్ని ఇటీవల ఉన్నతాధికారులకు వివరించాం. ఇప్పుడు రాష్ట్రమంతటా అమలు చేయాలని నిర్ణయించడం సంతోషాన్ని ఇస్తోంది. ఈ విధానం విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది.

యాసంగికి వెన్నుదన్ను

(మొదటిపేజీ తరువాయి) నాటేద్దాం... లేకపోతే నారు వృథా అవుతుందనే ఉద్దేశంతో ఎదురు చూశారు. అయితే... నీటిని దిగువకు తరలించడంతో నేరుగా గేట్ల ద్వారా విడుదల చేసేందుకు ఆస్కారం లేకుండా పోయింది. ప్రాజెక్టులో 20 టీఎంసీల కంటే ఎక్కువగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది. ఇలాంటి సమయంలో రైతులు పలుమార్లు ఉన్నతాధికారులకు సమస్యను విన్నవించారు. ఫలితంగా రెండు టీఎంసీల నీటి విడుదలకు ప్రభుత్వం అంగీకరించి పూర్తిగా వరి పంట కాకుండా ఆరుతడి పంటలు వేసుకోవాలని రైతులకు సూచించింది. ఈమేరకు సంబంధిత శాఖ అధికారులు 15 వేల ఎకరాల్లో వరి, 22,500 ఎకరాల్లో ఆరుతడి పంటల సాగుకు ఎత్తిపోతల ద్వారా నీటి విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఖరీఫ్ చివరలో చెరువులను నింపగా ప్రస్తుతం జలాశయంలో 520.01 మీటర్లతో 15.155 టీఎంసీల నీరుంది. ఎత్తిపోతల పథకంలోని నాలుగు మోటార్ల సహాయంతో 12 గంటలకు పాటు యాసంగి సాగు పూర్తయ్యే వరకు నీరందిస్తామని ప్రాజెక్టు డిప్యూటీ ఈఈ బాలగణేష్ తెలిపారు. బుధవారం ఉదయం 11.30 గంటలకు ఎత్తిపోతల పథకంలోని రెండు మోటార్లకు అందోలు ఎమ్మెల్యే బాబూమోహన్ మీటనొక్కి నీటిని విడుదల చేయనున్నారు. నీటి విడుదలకు ముందు శివ్వంపేట, లింగంపల్లి, వెండికోల్ గ్రామాల్లో చెరువులను పరిశీలించడంతోపాటు పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారని తెరాస మండలశాఖ అధ్యక్షుడు గోవర్ధన్ ముదిరాజ్ తెలిపారు.



కొత్తపేట మార్కెట్‌కు రోజూ దిగుమతి ఇలా... (దేశీ రకాలు)

- బత్తాయి: 600 టన్నులు
- నేల పనస: 150 టన్నులు
- ఆపిల్: 25,000 పెట్టెలు
- దానిమ్మ: 30,000 పెట్టెలు
- ద్రాక్ష: 25,000 పెట్టెలు



ఈనాడు, హైదరాబాద్

నగరంలో పండ్ల వినియోగం భారీగా పెరుగుతోంది. టోకునే కాకుండా చిల్లరగానూ ఎక్కువ మంది కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఒకప్పుడు ఎక్కడో ఒక చోట వీటి స్టాళ్లు కన్పిస్తే.. నేడు ఏ గల్లీలో చూసినా పండ్లు విక్రయించే చిల్లర వ్యాపారులు కనిపిస్తున్నారు. ఆరోగ్యంపై స్పృహ పెరగడం వీటి అమ్మకాలు ఊపందుకోవడానికి ఒక కారణం.

దేశవాళితో పాటు విదేశీ రకాలు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. ఇవి ఒకప్పుడు పెద్దపెద్ద వాణిజ్య కేంద్రాల్లో కన్పించేవి. ప్రస్తుతం వాటిని దాటి ఇళ్ల ముంగిట తోపుడు బండ్లపైనా దర్శన మిస్తున్నాయి. గతంతో పోల్చితే ధరలు దిగి రావడం ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు.






ఆరోగ్య 'ఫలం' ప్రాప్తిరస్తు

✦ నిత్యం 12 వేల టన్నుల వినియోగం ✦ విదేశీ పండ్లపై నగర వాసుల మక్కువ ✦ వాణిజ్య కేంద్రాలను దాటి తోపుడు బండ్లపైనా అమ్మకాలు

అమెరికా స్ట్రాబెర్రీ... న్యూజిలాండ్ కివి... వాషింగ్టన్ ఆపిల్.. కాలిఫోర్నియా ద్రాక్ష.. ఆస్ట్రేలియా లియన్ పియర్.. డ్రాగన్.. ఎడారి దేశాల ఖర్జూరాలు.. ఇలా అనేక రకాల విదేశీ పండ్లు ప్రస్తుతం భాగ్యనగర సందు సందుల్లోనూ దర్శనమిస్తున్నాయి. విదేశీ రకాలైన జామ, బొప్పాయి, హిమాచల్‌ప్రదేశ్, కాశ్మీర్ ఆపిల్, దానిమ్మ, నేల పనస, కర్బూజ తదితర రకాలు మార్కెట్‌ను ముంచెత్తుతున్నాయి. అన్ని రకాల రుచులను ఆస్వాదించడానికి భాగ్యనగర వాసులు ఆసక్తి చూపుతున్నారు. కివీ, స్ట్రాబెర్రీ లాంటి విదేశీ రకాలను ఇళ్ల వద్దకు తెచ్చి విక్రయిస్తుండటం విశేషం. ఆరోగ్యవంతులైనా... అనారోగ్యంతో బాధపడే వారైనా పండ్లను తినవచ్చు. కొన్నిటిలో పీచు పదార్థం ఎక్కువ ఉండటం వల్ల మలబద్ధక సమస్య ఉండదు. మరికొన్ని రకాలు అధిక రక్తపోటును నియంత్రిస్తాయి. అధిక బరువుతో ఇబ్బంది పడే వారు పండ్లను తీసుకోవడం వల్ల బరువును తగ్గించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.



భారీగా పెరిగిన దిగుమతులు..

ఇటీవల నగరంలో విదేశీ స్వదేశీ రకాల పండ్ల దిగుమతులు భారీగా పెరిగాయని కొత్తపేట పండ్ల మార్కెట్ వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. సీజన్‌లో కేవలం భాగ్యనగరంలో 12 వేల టన్నుల వరకు అన్ని రకాల వినియోగం ఉంటోంది. నగరం నుంచి ఇతర ప్రాంతాలకు అదే మొత్తంలో వినియోగం అవుతున్నాయి. ఇటీవల విదేశీ ఫలాలకు డిమాండ్ పెరుగుతున్నా.. దేశవాళీ రకాలకు కూడా ఎక్కువ ఆదరణ లభిస్తోంది. విదేశీ రకాల కంటే ధర అందుబాటులో ఉండటంతో అన్ని వర్గాల వారు తినగలుగుతున్నారు. ఈ కాలంలో ఎక్కువగా వచ్చే ఆపిల్, ద్రాక్ష, బత్తాయి. నేలపనస, బొప్పాయి, జామ తదితర రకాలు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి. ప్రస్తుతం వివిధ రకాల విదేశీ పండ్లు 8-12 వేల పెట్టెలు మార్కెట్‌కు దిగుమతి అవుతున్నాయి. గతంలో ఈ సంఖ్య 4-5 వేల పెట్టెలే. ధరలు తగ్గడం వల్ల మధ్య, దిగువ తరగతి వారు కొనుగోలు చేస్తున్నారు. ఒకటి రెండేళ్ల కిందట ఒక్కో కివీ పండు రూ.40 వరకు ధర పలికేది. నేడు అది రూ.10-12లోపే లభిస్తోంది. డ్రాగన్ పండు ఒక్కొక్కటి రూ.120 వరకు విక్రయించే వారు. నేడు రూ.50-60లోపే అమ్ముతున్నారు. గ్రీన్ ఆపిల్ కేజీ రూ.350 నుంచి తగ్గి నేడు రూ.200లోపే లభిస్తున్నాయి.

ఎక్కడ నుంచి వస్తున్నాయంటే..

చైతన్యపురి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే అతి పెద్దదైన గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ విదేశీ పండ్లకు పెట్టింది పేరు. నెదర్‌లాండ్స్ యూఎస్, చైనా, కెనడా, ఆస్ట్రేలియాలకు చెందిన వివిధ రకాలను ఇక్కడ హోల్‌సేల్ ధరలకు కొనుగోలు చేసి రిటైల్ వ్యాపారులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు.



- **గ్రీన్ ఆపిల్..** దీనికి ఇటీవల ఆదరణ పెరిగింది. నెదర్‌లాండ్స్, కెనడా, చైనా నుంచి ఇక్కడి హోల్‌సేల్ వ్యాపారులు దిగుమతి చేసుకుంటారు. నెలకు 10 వేల పెట్టెలు ఇక్కడికి దిగుమతి చేసుకుంటున్నారు. సిమ్లా నుంచి కూడా గ్రీన్ ఆపిల్ వస్తుంది



- **ఆపిల్..** ప్రధానంగా కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌ల నుంచి ఎక్కువగా వచ్చే ఆపిల్‌తో పాటు యూఎస్, చైనాకు చెందినవి కూడా ఇక్కడ లభ్యమవుతున్నాయి. స్వదేశీ, విదేశీ రకాల ధరల్లో కొంత వ్యత్యాసం ఉంటుంది. కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్‌లకు చెందిన ఆపిల్ పెట్టె (60-100 పండ్లు) సీజన్‌లో ధర రూ.1200 నుంచి 2వేల వరకు ఉంటే విదేశీ రకాల పెట్టె రూ.3వేల వరకు అమ్ముడుపోతోంది.



- **కివి..** యూఎస్, కెనడా, నెదర్‌లాండ్స్ ప్రాంతాల నుంచి వచ్చే కివి పండ్లకు గిరాకీ బాగా ఉంటోంది. 15 కిలోల పెట్టె ధర రూ.1000 వరకు పలుకుతోంది.



- **పియర్స్‌లో ఆకుపచ్చ, ఎరుపు రకాలు..** వీటిలో విదేశీ రకం కెనడా నుంచి దిగుమతి అవుతున్నాయి. స్వదేశీ రకం సిమ్లా నుంచి ఎక్కువగా వస్తున్నాయి. ఆకుపచ్చ, ఎరుపు రకాల్లో ఇవి ఆకట్టుకుంటున్నాయి. ఈ రెండింటికి ఆదరణ ఉంది. 32 పండ్లు ఉండే పెట్టె విదేశీ రకం అయితే రూ.2వేలు, స్వదేశీ రకం రూ.15 వందల వరకు అమ్ముడుపోతున్నాయి.



- **సంత్రాలు..** కెనడా, చైనా, నెదర్‌లాండ్స్ నుంచి వస్తున్నాయి. ఈ రకాలు ఎక్కువగా జూస్‌కు వినియోగిస్తారు. విదేశీ కావడంతో ధర ఎక్కువే 10 కిలోల పెట్టె ధర రూ.2వేల వరకు ఉంది. దేశవాళీ రకాలు మహారాష్ట్ర, కర్నాటక నుంచి వస్తాయి. ధర విదేశీ రకంతో పోలిస్తే సగాని కంటే తక్కువే.



పోషకాలు.. ఔషధ గుణాల సమ్మేళనం...

ప్రతి పండు పోషకాల సమ్మేళనమే. ఆయా సీజన్‌లో వచ్చే ఫలాలను తినడం ఎంతో మేలని పౌష్టికాహార నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని రకాల పండ్లు రోగాలను నయం చేస్తాయి. అధిక రక్తపోటు, అల్జీమర్స్ లాంటి జబ్బులకు ఔషధాలుగా పనిచేస్తాయని చెబుతున్నారు.



- విటమిన్ సి, కె., రకరకాల పోషకాలతో నిండిన దానిమ్మ, జామ వంటి సీజనల్ పండ్లు శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.
- జామపండులోని పీచు పదార్థం వల్ల మలబద్ధకం ఉత్పన్నం కాదు. జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు దోహదం చేస్తుంది. ఇది శరీర బరువును నియంత్రిస్తుంది. ఈ పండును తీసుకోవడం కడుపు నిండిన భావన కలుగుతుంది. సరైన పోషకాలు అందుతాయి. దీంతో ఇతర ఆహారం తక్కువగా తీసుకోవడం వల్ల అధిక బరువు సమస్య తగ్గుతుంది. ఏ విటమిన్ ఉండటం వల్ల కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.



- దానిమ్మలో పొటాషియం, ఏ, సి, బి6 విటమిన్లు, ఫోలిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు రొమ్ము, ప్రొస్టేట్ ఇతర కేన్సర్లు రాకుండా నివారిస్తాయి. గర్భిణులు దానిమ్మ పండ్లు తీసుకుంటే శిశువు ఎదుగుదలకు ఉపకరిస్తుంది. కాలేయ సమస్యలు నివారిస్తుంది. దానిమ్మ వివిధ రకాల అలెర్జీలను నియంత్రణలో ఉంచుతుంది.
- నేరేడు పండులో కాల్షియం, ఐరన్, పొటాషియం, విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వ్యాధి నిరోధక శక్తి పెంచడటంతోపాటు కళ్లు, చర్మ సౌందర్యానికి మంచివి. శరీరంలో హిమోగ్లోబిన్ శాతం పెంచడానికి ఇవి దోహదం చేస్తాయని అధ్యయనంలో తేలింది. అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచడానికి నేరేడు పండ్లు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు.
- బొప్పాయిలో ఉండే పీచు పదార్థం చెడు కొలెస్ట్రాల్‌తో పాటు పెద్దపేగు కేన్సర్ ముప్పును తప్పిస్తుంది. వీటిలో సి, ఎ విటమిన్లు ఉంటాయి. ఇందులో ఉండే బీటా కెరోటిన్ వ్యాధి నిరోధక శక్తిని ఇనుమడింపజేస్తుంది. కంటి ఆరోగ్యానికి మేలుచేస్తుంది.
- అన్ని ఫలాల కంటే చౌక అరటి పండు. దీనిలో తక్షణం శక్తిని ఇచ్చే గుణం ఉంటుంది. కాలంతో పని లేకుండా అన్ని సీజన్లలో ఇవి దొరుకుతాయి. యాంటీ ఆక్సిడెంట్లుతోపాటు విటమిన్లు, మినరళ్లు పుష్కలంగా ఉంటాయి. 100 గ్రాముల అరటి పండులో 90 కాలరీల శక్తి, 10 గ్రాముల పీచు, 12 గ్రాముల చక్కెర లభిస్తుంది. జీవక్రియలకు ఉపయోగపడే పోషకాలతోపాటు కాల్షియం, ఐరన్ ఉంటుంది. రక్తపోటును నియంత్రించి గుండె పనితీరును మెరుగు పరుస్తుంది.

ఆసక్తి పెరిగింది..

- క్రాంతి ప్రభాత్‌రెడ్డి, విదేశీ పండ్ల హోల్‌సేల్ వ్యాపారి



గతంతో పోల్చితే ప్రతి రోజు ఏదో ఒక పండు తినాలనే ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆపిల్, కివి, పియర్స్‌తో పాటు మరిన్ని విదేశీ రకాల వైపు మొగ్గు చూపుతున్నారు. మందులకు పెట్టే ఖర్చుకంటే విటమిన్లు ఇచ్చే పండు తింటే మేలనే తపనతో కొనడానికి వినియోగదారులు వెనకాడడం లేదు. ముఖ్యంగా పిల్లలకు నిత్యం పండ్లు తినిపిస్తున్నారు.

అన్ని రకాలు కొంటున్నారు...

- సయ్యద్ అఫ్సర్, హోల్‌సేల్ వ్యాపారి



స్వదేశీ, విదేశీ రకాలు కొంటున్నారు. సీజన్‌లో ధరలు కొంత తక్కువగా ఉండటంతో ఎక్కువగా కొంటారు. మిగతా రోజుల్లో కొంత డిమాండ్ తక్కువే. అధిక ధరల వల్ల తక్కువగా కొంటారు. గతంతో పోలిస్తే దేశవాళి రకాలైన ఆపిల్, బత్తాయి, జామ, సంత్రా, దానిమ్మ ఇలా ఏదో ఒకటి ఇంటిల్లిపాదీ తింటున్నారు. దీంతో పండ్లకు ఇటీవల ఆదరణ ఎక్కువైంది.

విదేశీ పండ్లలో.. పోషకాలు భలే...

- **కివి:** ద్రాక్షలాగానే ఇది తీగకు వేలాడే పంట. పులుపు తీపి కలిగిన రుచి ఉంటుంది. విటమిన్ సి, కె, ఇ అధికంగా ఉంటాయి. ఔషధ గుణం సంపన్నం.
- **ప్లమ్:** చూడటానికి చిన్న ఆపిల్, చిన్న సైజు టమాటాలా కనిపిస్తుంది. పెద్ద రేగు పండు సైజులో ఉంటుంది. ఇందులో క్యాల్షియం, సి, బి విటమిన్లు, మెగ్నీషియంతోపాటు ఇతర పోషకాలు ఈ పండులో మెండుగా ఉంటాయి. ఫైబర్ వల్ల జీర్ణశక్తి పెంచుతుంది.
- **డ్రాగన్:** క్యాబేజీ సైజులో పైకి గులాబి రంగులో ఉండే ఈ పండుకు దళసరి తొక్క ఉంటుంది. లోపల ఎక్కువగా తెలుపు, కొన్ని ఎరుపు రంగులో కనిపిస్తాయి. చిన్న గింజలు ఉంటాయి. విటమిన్ సి, ఫాస్పరస్, కాల్షియం, ఫైబర్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. వ్యాధి నిరోధక శక్తితోపాటు కేన్సర్లను నియంత్రిస్తుంది.
- **చెర్రీ:** ఇవి నగరానికి అధికంగా దిగుమతి అవుతుంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు, షుగర్స్, విటమిన్ సి, పొటాషియం పుష్కలంగా లభిస్తాయి.
- **స్ట్రాబెర్రీ:** విదేశాలతోపాటు మన వద్ద కూడా ఇది పండుతుంది. ఇందులోనూ విటమిన్ సి, కాల్షియం అధిక స్థాయిలో ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి.

మైనపు పూత, కార్బైడ్‌లతో జాగ్రత్త...

చాలా విదేశీ పండ్లను విదేశాల నుంచి రప్పిస్తున్నారు. ఆపిల్‌ను పలు దేశాల నుంచి నేరుగా ముంబయి నౌకాశ్రయానికి దిగుమతి చేస్తున్నారు. అక్కడ శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసి దేశంలోని ఇతర నగరాలకు పంపుతున్నారు. అమెరికా నుంచి ఆపిల్స్ హైదరాబాద్ మార్కెట్‌కు రావాలంటే తక్కువలో తక్కువ 40 రోజులు పడుతుంది. ఈ నేపథ్యంలో తాజాదనం కాపాడడానికి మైనం(వ్యాక్స్) పూత పూస్తున్నారు. ఇది మరీ ఎక్కువైతే అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తొక్క తీయకుండా నేరుగా తినే ఏ పండ్లు అయినా సరే బాగా శుభ్రం చేసిన తర్వాత తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. నల్లా నుంచి ధారగా పడుతున్న నీటి కింద ఉంచి బాగా కడిగితే మైనపు పూతతోపాటు రసాయన అవశేషాలు లేకుండా చేసుకోవచ్చు. విదేశాల నుంచి వస్తున్న పండ్లను కొని తినాలంటే దుకాణం నుంచి తెచ్చాక తినే వరకు చాలా భద్రంగా కాపాడాలి. 2 డిగ్రీల ఉష్ణోగ్రత లోపు నిల్వ చేయాలి. ఏ మాత్రం ఆలస్యమైనా వాటిపై ఉన్న మైనపు పూత కరిగి త్వరగా పాడయ్యేందుకు ఆస్కారం ఉంది. మామిడి పండ్ల సీజన్‌లో వాటిని ఎక్కువగా మగ్గించడానికి కార్బైడ్ వినియోగిస్తుంటారు. శరీర అవయవాలను ఇది తీవ్రంగా దెబ్బ తీస్తుంది. అయితే ప్రస్తుత రకాల్లో దీనిని వినియోగించడం తక్కువ. మైనపు పూత విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలి.

ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి...

- పండ్లలో సహజంగానే ఫ్యాట్, సోడియం, కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. చెడు కొలస్ట్రాల్ అసలు ఉండదు. అతి ప్రధానమైన పోషకాలు లభిస్తాయి. వివిధ రోగాలతో బాధపడే వారికి పండ్లు తినాలని వైద్యులు సూచిస్తుంటారు.
- అరటి పండ్లు, కమలాల్లో పొటాషియం అధిక స్థాయిలో లభ్యమవుతుంది. ఇది ఎక్కువగా ఉన్నవి తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.
- పండ్లలోని పీచు పదార్థాల వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ప్రమాణాలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె జబ్బుల బారిన పడే ముప్పు తగ్గుతుంది. జీర్ణక్రియకు సహాయపడి మలబద్ధకం రాదు.
- సి విటమిన్ శరీరంలోని కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. గాయాలు తొందరగా మానేలా చేస్తుంది. దంతాలను, చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది.

గడ్డిఅన్నారం మార్కెట్ కళకళ...

గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌కు వివిధ రాష్ట్రాల నుంచి రకరకాల పండ్లు విక్రయానికి తేవడంతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విరివిగా వస్తాయి. ఆపిల్, బత్తాయి, సంత్రా, దానిమ్మ, జామ, సపోట, పైనాపిల్, ద్రాక్ష దిగుమతి అవుతున్నాయి. మహారాజ రకం ఆపిల్‌పై ఎక్కువ మంది ఆసక్తి చూపుతుంటారు. దానిమ్మలో గణేష్, బేదా రెండు రకాలు వినియోగదారులను ఆకట్టుకుంటాయి. ఇప్పుడిప్పుడే ద్రాక్ష పంట చేతికందడంతో మార్కెట్‌కు వస్తోంది. గింజ లేని ద్రాక్షకు మంచి డిమాండ్ ఉంది. ఇది హోల్‌సేల్ కావడంతో వినియోగదారులకు నేరుగా కొనుగోలు చేసుకునే అవకాశం ఇక్కడ లేదు. నలుగురు కలిసి వారికి కావాల్సిన పండ్ల రకాలు ఒకటి రెండు పెట్టెల చొప్పున కొనుగోలు చేసుకుని విడివిడిగా పంచుకుంటారు.



అలర్జీలు ఉంటే.. 'అవి' తినొద్దు

-డాక్టర్ రమణప్రసాద్, శ్వాసకోశ వ్యాధి నిపుణులు, కిమ్స్



సాధారణ జలుబు నుంచి కాపాడుకోవడానికి నిమ్మజాతి పండ్లు నిమ్మకాయ, బత్తాయి, ఆరెంజ్, ఉసిరి కాయ మంచిది. వీటిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెంచుతుంది. తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులైన బ్రాంకైటీస్, అలర్జిక్ బ్రాంకైటిస్, ఆస్తమా ఉన్న వారు వీటిని తీసుకుంటే మాత్రం కొందరిలో సమస్య పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి శ్వాసకోశ అలర్జీలు ఉన్నవాళ్లు ఈ రకాల పండ్లకు దూరంగా ఉండటమే మంచిది. కొందరు అప్పటి వరకు మంచిగా ఉన్నా సరే... ఈ రకాల పండ్లు తిన్నా, జ్యూస్ తాగినా.. కొంత సేపటికి ఒక్కసారిగా గొంతులో నస, దగ్గు, జలుబు, ముక్కు కారడం తదితర ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇలాంటి వారు వాటి జోలికి వెళ్లకుండా ఉండటమే మేలు. సీతాఫలం కూడా ఆస్తమా ఉన్నవారిలో సమస్యను ఎక్కువ చేస్తుంది. సాధారణంగా ఆపిల్, బొప్పాయి, సపోటా, దానిమ్మ పండ్లు అలర్జీలకు గురి చేయవు. ఇవి తినవచ్చు. ముఖ్యంగా శీతాకాలంలో పండ్లను ఫ్రిజ్‌లో పెట్టకుండా శుభ్రంగా కడిగి తీసుకోవాలి. సిట్రస్ అధికంగా ఉండే వాటిని ఖాళీ కడుపుతో తింటే ఎసిడిటీ పెరిగి ఆస్తమా తీవ్రతకు కారణమవుతుంది. బెర్రీ పండ్లు కూడా అలర్జీలకు కారణమవుతాయి.

కిడ్నీ రోగులు వీటికి దూరంగా ఉండాల్సిందే..

-డాక్టర్ శ్రీభూషణ్‌రాజు, సీనియర్ నెఫ్రాలజిస్టు, నిమ్స్



కిడ్నీ సమస్యలతో బాధపడే వారు ఆపిల్, బొప్పాయి తప్ప అన్ని రకాల పండ్లకు దూరంగా ఉండటమే మేలు. ఎందుకంటే పండ్లలో పొటాషియం శాతం ఎక్కువగా ఉంటుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తుల్లో ఇది అవసరం. అదే కిడ్నీ వ్యాధి ఉన్నవారిలో పొటాషియంను మూత్రపిండాలు వడ పోయలేవు. ఫలితంగా రక్తంలో పేరుకు పోతుంది. దీంతో గుండె పనితీరుపై ప్రభావం పడుతుంది. పుచ్చకాయ, దానిమ్మ, అరటి, మామిడి పండ్లు, సపోటాల్లో ఎక్కువగా పొటాషియం ఉంటుంది. వీటికి దూరంగా ఉండాలి. అధిక రక్తపోటు ఉన్నవాళ్లు ఎక్కువ పండ్లు తీసుకోవాలి. కాల్షియం, పొటాషియం ఉన్నవి తీసుకోవడం వల్ల రక్త నాళాలు బాగా పనిచేస్తాయి. 5-10 శాతం బీపీ తగ్గించుకోవచ్చు. నిత్యం వ్యాయామం, పండ్లు తీసుకోవడం వల్ల బీపీని నియంత్రణలో పెట్టుకోవచ్చు. మధుమేహం ఉన్నవాళ్లు అన్ని రకాల పండ్లు మితంగా తినొచ్చు. అయితే భోజనంతో పాటు తినకూడదు. భోజనంలో చాలా కేలరీలు ఉంటాయి. శరీరంలో సుగర్ స్థాయి పెంచుతాయి. స్నాక్స్, అల్పాహారం సమయంలో వీటిని తీసుకోవాలి. ఒక్కసారిగా ఎక్కువగా తీసుకోకూడదు.

చదువులకు సై.. క్రీడలకు జై!

గురుకుల విద్యార్థుల ప్రతిభ • జిన్నారంలో రాష్ట్రస్థాయి శిక్షణలు


ఐఐటీతోపాటు పలు పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తోన్న గురుకులాలు.. క్రీడల్లోనూ విద్యార్థుల్ని తీర్చిదిద్దుతున్నాయి. కేవలం జిల్లా స్థాయిలోనే కాకుండా.. రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీలకు విద్యార్థుల్ని సిద్ధం చేస్తున్నాయి. దీనికి జిన్నారం గిరిజన గురుకుల పాఠశాల వేదికైంది. రాష్ట్రంలోని పలు గురుకులాల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా శిబిరాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. కుస్తీ, చెస్‌తో పాటు పలు క్రీడలలో శిక్షణ కార్యక్రమం జనవరి 8 వరకు జరుగుతోన్న తీరుపై 'న్యూస్‌టుడే' కథనం.



జిన్నారంలోని గిరిజన గురుకుల పాఠశాల

న్యూస్‌టుడే, జిన్నారం

జిన్నారంలోని గిరిజన గురుకులంలో కుస్తీ, చదరంగం క్రీడలలో నైపుణ్యం ఉన్న శిక్షకులు విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నారు. వరంగల్ జిల్లా అశోక్‌నగర్, వరంగల్, సంగారెడ్డి జిల్లా జిన్నారం, మెదక్ జిల్లా నర్సాపూర్, నిజామాబాద్ జిల్లా గాంధారి, మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్, నిజామాబాద్ జిల్లా చీమన్‌పల్లి, హైదరాబాద్‌లోని యాకుత్‌పుర గురుకులాలకు చెందిన విద్యార్థులకు కుస్తీలో ప్రత్యేక తర్ఫీదును ఇస్తున్నారు. చెస్‌లో జిన్నారం, చీమన్‌పల్లి, కొడంగల్, యాకుత్‌పురా


చెస్‌లో..


కుస్తీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

గురుకులాలకు చెందిన విద్యార్థులు ఈ నెల 8 వరకు శిక్షణ పొందుతారు. పోటీదారున్ని ఎలా తట్టుకోవాలి, పోటీల్లో భాగంగా ప్రత్యర్థుల్ని ఎలా మట్టి కరిపించాలనే అంశంలో రాటుదేలుతున్నారు. ఉదాహరణకు కుస్తీ పోటీలో దోబీఘాట్, ఏక్‌చాక్, జోలీ, బ్యాక్‌త్రో ఇలా అనేక అంశాల్లో తర్ఫీదును ఇస్తారు. ఇంటర్ సొసైటీ శిక్షణా శిబిరం పేరుతో కార్యక్రమం నిర్వహిస్తున్నామని గురుకులం వర్గాలు తెలిపాయి. విద్యార్థులు తమ గురుకులాలు వదిలి ఇక్కడికి శిక్షణ కోసం వచ్చారు. కాబట్టి అక్కడ బోధనకు దూరం అవుతున్నారు. అందుకే వారికి నష్టం కలుగకుండా విద్యార్థుల తరగతుల వారీగా చదువులు చెప్పిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు గంటల పాటు బోధన చేయిస్తున్నారు. భోజనం, వసతి కూడా ఇక్కడే అందిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో నాలుగు శిబిరాలు... త్వరలో గురుకులాల జాతీయ స్థాయి పోటీలు నిర్వహించనున్నారు. విద్యార్థుల గురుకులాల సత్తా చాటడానికి ఉన్నతాధికారులు శిక్షణ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందుకే అన్ని వసతులు ఉన్న గురుకులాలను ఎంపిక చేసి తర్ఫీదును ఇస్తున్నారు. జిన్నారంలో కుస్తీ, చెస్, వరంగల్ జిల్లా అశోక్‌నగర్‌లో వాలీబాల్, హ్యాండ్‌బాల్, ఖమ్మంలో కబడ్డీ, ఖోఖో, మిర్యాలగూడలో అథ్లెటిక్స్‌లో శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కుస్తీ పోటీలకు సిద్ధం అయ్యే విద్యార్థులకు భోజనం కూడా ప్రత్యేకంగా ఉంటుందని చెబుతున్నారు. జిన్నారం గురుకులంలో చదువుతున్న విద్యార్థులలో క్రీడల్లో ప్రతిభ చూపే వారిని రాష్ట్ర స్థాయి శిబిరాలకు పంపారు. మొత్తానికి శిక్షణా శిబిరంతో జిన్నారం గిరిజన బాలుర ఆంగ్ల మాధ్యమ గురుకులం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. బాలికల గురుకులాలకు చెందిన వారికి కూడా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శిక్షణను ఇవ్వటం విశేషం.

విజయానికి మెలకువలు



–కైలాష్, గాంధారీ గురుకులం

గత నెల 21 నుంచి కుస్తీ క్రీడలో శిక్షణ పొందుతున్నాను. కేవలం ఒక్క టోర్నీకి పనికి వచ్చేలా కాకుండా భవిష్యత్తులో కుస్తీ పోటీలకు తలపడేలా శిక్షణను ఇస్తున్నారు. ఇది భవిష్యత్తుకు బంగారు బాటే నని చెప్పక తప్పదు. ఇదే సమయంలో చదువులకు ఆటంకం కలుగటం లేదు.

ఎత్తుగడలు...



–తారా ప్రకాశ్, చీమన్‌పల్లి

చదరంగంలో ఎత్తుకుపై ఎత్తు వేసే తర్ఫీదు చాలా తోడ్పడుతోంది. అనేక మెలకువలు నేర్పుతున్నారు. ఇదే సమయంలో వివిధ గురుకులాల నుంచి వచ్చిన విద్యార్థులు ఆడుతోన్న తీరుతో ఎలా ఆడాలో తెలుస్తోంది. భవిష్యత్తుకు మంచి పునాది అని చెప్పక తప్పదు.

భవిష్యత్తులో ఉపయోగం...



– బాబూలాల్, పీడీ

క్రీడా శిబిరంలో నిర్వహిస్తున్న రెండు ఆటలు భవిష్యత్తుకు తోడ్పడేవే. రెండు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఉన్నవి కావటం వల్ల విద్యార్థుల్లో నేర్చుకోవాలన్న తపన బాగా కనిపిస్తోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థుల ప్రతిభ, వారి నైపుణ్యాలను గుర్తించి పలు సూచనలు చేస్తున్నాం. జాతీయ అంతర్జాతీయ వేదికలపై రాణించే వీలుంది.

పూర్తి స్థాయిలో ఏర్పాట్లు...



– సురేశ్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్

రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు శిక్షణ పొందుతున్న శిబిరం కావటంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశాం. భోజనం, వసతి, విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగకుండా బోధన చేయిస్తున్నాం. రాష్ట్రస్థాయి శిబిరంతో గురుకులానికి మంచి పేరు వస్తోంది. జిన్నారం గురుకులం విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో రాణిస్తున్నారు.

చేతులే చురకత్తులు..!

ఆత్మరక్షణ విద్యలో ఆరితేరిన చిన్నారి


ప్రశంసాపత్రం అందుకుంటున్న ఆయూష్

న్యూస్‌టుడే, పటాన్‌చెరు అర్బన్

ఆత్మరక్షణ విద్యలో చిన్ననాటి నుంచే బాలికలు తర్ఫీదు పొందుతున్నారు. పదకొండేళ్ల ఓ బాలిక కరాటేలో రాణిస్తూ అందరినీ అబ్బుర పరుస్తోంది. తండ్రి ప్రోత్సాహంతో ఐదేళ్ల నుంచి కరాటే శిక్షణ తీసుకుంటూ.. పలు పతకాలు సాధిస్తూ అందరి మన్ననలు అందుకుంటోంది. అంతే కాదు.. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ.. తాజాగా బెంగళూరులో నిర్వహించిన ఆత్మరక్షణ పోటీల్లో ప్రత్యర్థులను ఎదుర్కొని జాతీయ స్థాయి కరాటే పోటీల్లో క్యాంసం గెలుచుకున్న ఆయూష్‌పై కథనం.

తండ్రి ప్రోత్సాహంతోనే..

బాలిక శేరిలింగంపల్లి విద్యాంజలి ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. ఆమె తండ్రి వృత్తిరీత్యా ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యునిగా పనిచేస్తున్నారు. సమాజంలో జరుగుతోన్న ఘటనలు దృష్టిలో ఉంచుకుని ఆత్మరక్షణ నేర్పాలని బాలికకు ఐదేళ్ల నుంచే పటాన్‌చెరు శాంతినగర్‌కాలనీలో ఉన్న కరాటే శిక్షణ కేంద్రంలో చేర్పారు. అప్పటి నుంచి కూతురుకు పూర్తి ప్రోత్సాహం ఇస్తూ వారానికి దాదాపు నాలుగు గంటల పాటు శిక్షణ ఇప్పించారు. బాలిక తన ప్రావీణ్యాన్ని మెరుగుపరుచుకుని ఇప్పటివరకూ ఆమె వెళ్లిన ప్రతి పోటీల్లో బంగారు పతకం లేదా ఏదో ఒక పతకం సాధిస్తూనే ఉంది.

కరాటేలోనే కాదు..

నిత్యం కరాటే పోటీలకు వెళ్లినా ఎక్కడా చదువులో వెనుకాడకుండా ఆరో తరగతిలో 90 శాతం పైగా మార్కులు తెచ్చుకుంది. ఉపాధ్యాయులు మన్ననలు పొందుతోంది. కరాటేతోపాటే సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా పోటీల్లో పాల్గొంటోంది. ప్రముఖులు మాటలను అనుకరించి మాట్లాడటం ఈ బాలిక ప్రత్యేకత. ఓసారి టీవీలో ప్రధాని మోదీ ప్రసంగాన్ని విని యథాతదంగా అనుకరించి అందరినీ ఆశ్చర్యపరించింది.

కొన్ని విజయాలు..

- 2014 మౌలాలీలో నిర్వహించి జిల్లా స్థాయి కరాటే పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి వెండిపతకం సాధించింది.
- 2014 దిల్‌సుఖ్‌నగర్ కొత్తపేటలో రాజధాని గార్డెన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో తొలిస్థానం దక్కించుకుని బంగారు పతకం సాధించింది.
- 2015 యూసుఫ్‌గూడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయస్థానం సాధించి వెండిపతకం సాధించుకుంది.
- 2015 ఎల్బీనగర్ ఇండోర్‌స్టేడియంలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో తృతీయస్థానం గెలుచుకుని క్యాంసం అందుకుంది.
- 2015 కోట్లవిజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో తృతీయస్థానంలో నిలిచి క్యాంసం దక్కించుకుంది.
- 2016 కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ద్వితీయస్థానంలో నిలిచి వెండిపతకం కైవసం చేసుకుంది.
- 2017 బెంగళూరులో ఆత్మరక్షణకోసం ప్రత్యర్థులపై దాడి చేయడం.. అనే జాతీయస్థాయి పోటీల్లో తృతీయస్థానంలో నిలిచి క్యాంసం గెలుచుకుంది


గ్రామీన యువతి వేషధారణలో..

అంతర్జాతీయ స్థాయిలో..

ఆయూష్

తొలుత ఆత్మరక్షణ కోసం నేర్చుకున్నా.. రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించడంతో మరిన్ని పతకాలు సాధించాలని ముందుకు వెళుతున్నా. ఎప్పటికైనా అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే కృషి చేస్తున్నా. చిన్ననాటి నుంచి నేర్చు కోవడంతో దీనిలో ఇప్పటికే ప్రావీణ్యం సంపాధించా మరిన్ని మెళకువలు నేర్చుకుని అంతర్జాతీయ స్థాయిలో ఎప్పటికైనా సాధిస్తా.

చురుకుతనం చూసి..

– నాగేశ్వరరావు, బాలిక తండ్రి

ఆయూష్ చిన్ననాటి నుంచి అన్నింటా చురుకుగా ఉండేది. దీనితో ఐదో ఏటనే కరాటేలో శిక్షణ ఇప్పించాం. దీనికి తోడు ఆమె ఎక్కడికి వెళ్లినా ఏదో పతకం సాధించుకుని వచ్చేది. దీనితో తల్లి దండ్రులుగా మరింత ప్రోత్సహించి మరిన్ని మెళకువలు నేర్చుకునేందుకు శిక్షణ ఇప్పించాం.

ఆత్మరక్షణకు ఉపయోగం

– రమేశ్, కరాటే శిక్షకుడు

ప్రస్తుతం సమాజంలో వస్తున్న వింతపోకడలో బాలికలు, యువతులపై దాడులు జరుగుతున్నాయి. తమ వెంట ఎవ్వరూ లేకపోయినా సరే ఒంటరిగా ఆకతాయిలను ఎదుర్కొనే విధంగా కరాటేలో శిక్షణ ఇస్తున్నాం. ఒక్కసారి చెబితే పసిగట్టే విధంగా నేర్చుకుంటోంది.


సాకిచెరువు

పారిశ్రామిక ఖిల్లా... పర్యాటక శోభ

● అభివృద్ధికి పక్కా ప్రణాళికలు ● పటాన్‌చెరు రూపురేఖల్లో మౌలిక మార్పు

న్యూస్‌టుడే, పటాన్‌చెరు

ఆసియా ఖండంలో అత్యధిక కాలుష్య ప్రభావిత ప్రాంతం అది. దేశవ్యాప్తంగా నిపుణులు పెద్దఎత్తున తరలివచ్చి పరిశోధనలు చేసిన గడ్డ అదే. కాలక్రమేణా మారుతోన్న పరిస్థితులకు అనుగుణంగా పర్యావరణం మెరుగు పడింది. హైదరాబాద్‌తో ముడిపడే ప్రాంతంగా మారింది. ప్రమాదకరమైన పరిశ్రమలు చాలా వరకు తరలాయి. ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేయాలని సర్కారు యోచిస్తోంది. భారీ పెట్టుబడులతో ప్రణాళికలకు శ్రీకారం చుట్టింది.

ప్రతిపాదనలు ఇలా..

పటాన్‌చెరులో దాదాపు 1500 పై చిలుకు చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయి. వీటిల్లో 25వేలకు పైగా కార్మికులు పనిచేస్తున్నారు. ఇంజినీరింగ్, ఐటీ తరహా పరిశ్రమలతో పాటు రసాయన పరిశ్రమలు సైతం ఉన్నాయి. పట్టణాన్ని సుందరీకరణ చేసేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. జాతీయ రహదారికి ఆనుకొని పట్టణానికి మణిహారంగా ఉన్న సాకి చెరువును అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసింది. 90 ఎకరాల చెరువు గట్టును ట్యాంక్‌బండ్ తరహాలో తీర్చిదిద్దడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు రూ. 3. 5 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. దీనిలో పగలు రాత్రి అనే తేడా లేకుండా రాత్రులు వెలుతురు చిమ్మే దీపాలు అమరుస్తారు. సేద తీరడానికి బల్లలు ఏర్పాటు చేస్తారు. అందమైన విగ్రహాలు పెడతారు.


అంబేడ్కర్ కూడలి..

చెరువు గట్టుకు రెండు వైపులా చిన్న మైదానాల్ని పచ్చదనంతో తీర్చిదిద్దుతారు. ఆహ్లాదకరంగా ఉండేటట్టు చూస్తారు.

● పటాన్‌చెరు చౌరస్తాను ఎల్ బీనగర్ తరహాలో రింగురోడ్డు నిర్మాణం చేపట్టడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అడ్డంకిగా ఉన్న పోలీస్టేషన్‌ను తరలించనున్నారు. స్థలాన్ని రహదారికి వినియోగిస్తారు. స్టేషన్‌కు ప్రత్యామ్నాయంగా ఆర్‌అండ్‌బీ కార్యాలయ భవనాన్ని కూల్చివేశారు. స్థలాన్ని స్టేషన్‌కు అప్పగించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ పెరిగిపోయి ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం చుట్టూ రింగు తరహాలో నిర్మించి నిబంధనల ప్రకారం వాహనాల ప్రయాణం చేసేటట్టు ఏర్పాట్లు చేస్తారు. ఇందుకు కావలసిన మరో స్థలం పక్కనే ఉన్న ఏరియా ఆసుపత్రికి చెందిన స్థలాన్ని తీసుకుంటున్నారు.

● స్థానిక మార్కెట్ మీదుగా 40 గ్రామాలకు ప్రయాణం చేయాల్సి ఉంది. స్థానికంగా రోజువారీగా రైతుల కూరగాయల అమ్మకాలు జరుగుతున్నాయి. తెల్లవారు జాము నుంచి మధ్యాహ్నం వరకు కొనసాగుతున్నాయి. ఆ తరువాత స్థానిక దుకాణదారులు అమ్మకాలు సాగిస్తున్నారు. దీని వల్ల వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. స్థానికంగా 20 దుకాణాల సముదాయం నిర్మించారు. దాన్ని కూల్చివేసి రహదారి వెడల్పు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అంతరాయం లేని ప్రయాణం సాగేటట్టు రహదారిని తీర్చిదిద్దాలని పాలకులు యోచిస్తున్నారు. మార్కెట్‌ను మార్కెట్ కమిటీ ప్రాంగణంలోకి తరలించనున్నారు. అక్కడ రూ. 1. 5 కోట్లతో ప్రత్యేకంగా దుకాణాల సముదాయం నిర్మించనున్నారు.


తరలించనున్న పోలీస్‌స్టేషన్

● పటాన్‌చెరు, రామచంద్రాపురం పట్టణాలకు చెందిన కార్యాలయాన్ని స్థానికంగా ఏర్పాటు చేసే విధంగా ప్రత్యేకంగా భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అన్ని రకాల సేవలు స్థానికంగా జరిగేట్టు ఏర్పాట్లు చేస్తున్నారు. అలానే బాలుర పాఠశాలకు చెందిన 3 ఎకరాల విస్తీర్ణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ భవనం నిర్మించనున్నారు. దీనిలో అన్ని రకాల క్రీడలకు సంబంధించిన సౌకర్యాలు కల్పించనున్నారు. ఇందుకు స్థల సేకరణ ఇప్పటికే పూర్తి చేశారు. పాఠశాల భవనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పాఠశాలలో విలీనం చేశారు. ఇది జాతీయ రహదారికి ఆనుకొని ఉంది. దీంతో క్రీడాకారులకు సౌకర్యవంతంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. మైత్రీమైదానంలో రూ. మూడు కోట్లతో మినీ స్టేడియం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. గ్రామీణ ఆటలకు ప్రాధాన్యం ఇచ్చేటట్టు నిర్మాణాలు చేపట్టనున్నారు. కనుమరుగు అవుతోన్న ఆటలకు ప్రాధాన్యం ఇస్తారు. శాప్ పర్యవేక్షణ చేస్తోంది.

జాతీయ స్థాయిలో గుర్తింపు తెస్తాం

– మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్యే

జాతీయస్థాయిలో పటాన్‌చెరుకు ప్రాధాన్యం దక్కుతుందుకు కృషి చేస్తున్నాం. ముఖ్యంగా పర్యాటక పరంగా అభివృద్ధికి ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పటికే ఇక్రిశాట్, నిజాం కాలం నాటి నిర్మాణాలు పట్టణానికి అందాన్ని ఇచ్చాయి. వీటితోపాటు సాకి చెరువు అభివృద్ధిలో భాగంగా ట్యాంక్‌బండ్, రింగ్ రోడ్ల తరహా ఏర్పాట్లు చేస్తున్నాం.

అక్కా తమ్ముళ్లు అదుర్స్

నృత్యంలో ఒకరు.. స్కేటింగ్‌లో మరొకరు


న్యూస్‌టుడే, జిన్నారం


కూచిపూడిలో అంతర్జాతీయస్థాయి పోటీలకు అమూల్య


స్కేటింగ్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన హరిహరణ్‌రెడ్డి

గ్రామంలో ఒకరు ప్రతిభా వంతులు అయితే ఆ కుటుంబానికి ప్రత్యేకత ఉంటుంది. అలాంటిది ఒకే ఇంట్లో ఇద్దరు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించటం నిజంగా గొప్ప విషయంగానే చెప్పాలి. జిన్నారం మండలం సోలక్‌పల్లికి చెందిన అక్కా తమ్ముళ్లు పలు రంగాల్లో ప్రతిభ చూపి అనేక బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు. ప్రస్తుతం వారి ప్రతిభకు గుర్తింపుగా ఒకరు శ్రీలంకలో జరిగే అంతర్జాతీయ కూచిపూడి నృత్య పోటీలకు ఎంపిక కాగా, మరొకరు స్కేటింగ్‌లో ఈ నెలలో చెన్నైలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

జిన్నారం మండలం సోలక్‌పల్లికి చెందిన డి శ్రీధర్‌రెడ్డి, ప్రవీణల కూతురు అమూల్య కూచిపూడి నృత్యంలో, కుమారుడు హరిహరణ్ రెడ్డి స్కేటింగ్‌లో ప్రతిభ చూపుతున్నారు. చిన్నప్పటి నుంచి చదువులతో పాటు ఇతర రంగాల్లో ప్రతిభ చూపుతున్నారు. వ్యవసాయ కుటుంబమైనా శ్రీధర్‌రెడ్డి పిల్లలకు ప్రత్యేక తర్ఫీదును ఇవ్వటానికి సోలక్‌పల్లి నుంచి బీరంగూడలో ఉంటున్నారు. కొండాపూర్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో అమూల్య 8వ తరగతి చదువుతోంది. కుమారుడు ఆరో తరగతి చదువుతున్నాడు. అమూల్యకు నృత్యంలో ఆసక్తిని బట్టి కూచిపూడిలో అనేక ప్రదర్శనలు ఇచ్చారు. హైదరాబాద్‌లోని ప్రధాన వేదికలపై ప్రతిభ చూపి బంగారు వెండి పతకాలు అందుకున్నారు. రాష్ట్రస్థాయి ప్రదర్శనలిచ్చి పలువురి మన్ననలు అందుకున్నారు. ఇప్పటిదాకా 50కి పైగా ప్రదర్శనలు ఇచ్చారు. నిజామాబాద్‌లోనూ ప్రదర్శనలు ఇచ్చారు. దీంతో అమూల్య ప్రతిభను చూసిన నిర్వాహకులు వచ్చే మార్చిలో నిర్వహించే ప్రపంచ స్థాయి కూచిపూడి నృత్య ప్రదర్శనకు శ్రీలంక పంపిస్తున్నారు. ఈ ఎంపిక తమకు గర్వకారణమని శ్రీధర్‌రెడ్డి 'న్యూస్‌టుడే'తో తెలిపారు. స్కేటింగ్‌లో హరిహరణ్‌రెడ్డి అండర్ 12 ఏళ్ల విభాగంలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 27న చెన్నైలో నిర్వహించే పోటీలకు ఎంపిక అయినట్లు రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీనికి ప్రత్యేకంగా శిక్షణ పొందుతున్నాడు. రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌లో నిర్వహించిన స్కేటింగ్ పోటీల్లో మూడు బంగారు, ఒక వెండి, మరో రెండు కాంస్య పథకాలు సాధించిన నే పథ్యంలో హరిహరణ్‌రెడ్డిని జాతీయ స్థాయికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కూచిపూడిలో అంతర్జాతీయ స్థాయిలో, స్కేటింగ్‌లో ప్రపంచ స్థాయి గుర్తింపు రావాలన్నదే తమ లక్ష్యమని ఈ అక్కా తమ్ముళ్లు అంటున్నారు.


జిల్లా పాలనాధికారి చేతుల మీదుగా అవార్డు


విద్యార్థులతో కలిసి అవార్డు

బోధన కళ.. రచనలు భళా

● రచయిత్రిగా భాష్యం అనురాధ సేవలు

న్యూస్‌టుడే, పటాన్‌చెరు

లక్ష్యంతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు.. పట్టుదలతో పనిచేస్తే.. విజయం దక్కించుకోవచ్చు.. కోరిక బలంగా ఉంటే.. విధులు నిర్వహిస్తూనే.. నచ్చిన రంగంలో గుర్తింపు పొందవచ్చని ఆ ఉపాధ్యాయురాలు నిరూపించారు. జాతీయస్థాయిలో రాణించారు. పలు అవార్డులు పొందారు. ఆమె భాష్యం అనురాధ. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామం గురుకుల పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ.. రచయిత్రిగా రాణిస్తున్నారు.

ప్రతిభ ఇలా.. రాసిన పుస్తకాలు.. అశోక్ అనుబంధం, స్టూడెంట్ విజన్, జ్ఞాపిక, బతుకమ్మ పాటలు, స్త్రీ.

● తెలుగు విశ్వవిద్యాలయంలో చలం సాహిత్యంలో స్త్రీ అనే అంశంపై పత్రసమర్పణ, భాషాభివృద్ధిలో పత్రికలపాత్ర అనే అంశంపై పత్రసమర్పణ, ముంబయిలో జరిగిన కథానిక అనే అంతర్జాతీయ స్థాయి సదస్సులో తెలుగు-వెలుగులు కార్యక్రమంలో పత్రసమర్పణ.


దేశపతి నుంచి సన్మానం..

● రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో నిర్వహిస్తున్న స్వారో అథర్ కోసం నిర్వహించిన రచనల పోటీల్లో రాష్ట్రస్థాయి నగదు పురస్కారం.

● 2016 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు.

● తేజా ఆర్ట్స్ క్రియేషన్ వారు సాహిత్య పురస్కారం.

అవకాశాలు అనేకం: భాష్యం అనురాధ, ఉపాధ్యాయురాలు

రచనలు చేయడం నాకు ఎంతో ఇష్టం. ఈ క్రమంలో నిత్యం ఉపాధ్యాయవృత్తిలో బిజీగా ఉన్నా.. దక్కిన అవకాశాలను వినియోగించుకొంటాను. నాకు తెలిసిన విషయాల్ని విద్యార్థులకు పంచుతున్నాను. వారి ఎదుగుదలే ముఖ్యం. అందుకే నిరంతరం పని చేస్తున్నా.

BANK EXAMS
GENERAL AWARENESS

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

4. The Non-Executive Chairman of Bank of India is ....
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

8. HDFC Bank's Artificial Intelligence (AI)-based chatbot is ....
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....

★ Bank of Maduhra Limited merged with .... **A: 2**
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which bank merged with Oriental Bank of Commerce in 2004? **A: 3**
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

ప్రతిభ

Present CEO of NCDEX is ...?

1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

12. SEBI raised the investment limit for FPIs in central government securities. The term FPI stands for ....
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

15. RBI imposed a penalty of Rs 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?



Writer:
Veeraswamy. A
Subject Expert

1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

26. Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

27. Present CEO of NCDEX is ....
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

28. Punch line of NCDEX is ....
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

31. Union Government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

35. In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

36. State Bank of Saurashtra merged with which Bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

టీఆర్‌టీ-2017

ENGLISH METHODOLOGY

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

ప్రతిభ

Oral fluency is the hall mark of...?

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.



Writer:
Sk. Rahamatulla
Subject Expert

DIRECT METHOD

'A language could best be taught By using it actively in the class room' -Franke

METHOD

1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.

Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH

1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE

1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.

Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger

★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

★ Also known as Classical method/ Prussian method (USA).

★ Foreign phraseology can be learnt through translation.

★ Word-for word translation is the focus.

★ Vocabulary is taught through bilingual list.

★ Grammar is taught deductively (Rules first-Examples next).

★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.

★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.

★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.

★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.

✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.

✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.

✪ Oral practice is neglected.

Characteristic features:

★ Establishes a direct bond between word, idea and experience.

★ Translation in every form is banished from the class room.

★ Attaing oral fluency (speech training) is the prime focus.

★ Vocabulary is taught by means of objects/ natural context.

★ Grammar is taught inductively (Examples first Rules-next)

★ Unit of teaching is a sentence.

★ Extensive use of AV aids.

Advantages:

★ Makes the pupils think in English.

★ Cramming of words is discouraged (memorisation).

★ An English atmosphere is created in the class room.

Limitations:

✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.

✪ Laborious method as it needs lot of preparation by the teacher.

✪ Complete banishment of use of M.T is not possible.

✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.

✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.

★ Mother tongue is used to activate the target language by the teacher.

★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

★ Mother tongue equivalents of English words are told to the class.

★ Rules of grammar are not taught separately.

★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.

★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.

★ Sentence is the unit of teaching.

Advantages:

★ Less expensive than direct method.

★ Not necessary to use costly aids.

★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

✪ Careless handling of this method would end up as GT method.

✪ May be suitable for adult learners.

✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far The shortest road to speak and write it.'

- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.

★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.

★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

★ A revolt against Direct method.

★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.

★ It gives due importance to Text Books and Readers.

★ Permits the use of mother tongue wherever necessary.

★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

★ Reading helps to make the writing easy.

★ It helps to increase the vocabulary of the students.

★ This method is economical in terms of time and money.

Limitations:

✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.

✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.

★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

★ Learners learn by doing things.

★ Imperative drills (command) make the learners to acquire the language.

★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.

★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.

★ Grammar is taught inductively.

Advantages:

★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.

★ Learning is made permanent as it is experienced.

★ It is more enjoyable and less stressful.

Limitations:

✪ The whole of language cannot be taught through commands.

✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2



అనగనగా ఓ ఊరుంది... అక్కడంతా బోలెడు వజ్రాలు.... ఎన్నంటే టన్నులకు టన్నులు... ఏ గోడ చూసినా వజ్రాలే... ఏ గుంజ చూసినా అవే... అయితే వాటిని ఎవ్వరూ తియ్యరు... అస్సలు పట్టించుకోరు... ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!

ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!



■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్

Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది

- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

కథ

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.


'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



జవాబులు: **స్కూల్ సవాల్:** 1. జాన్ లోగీ బెయిర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే **నీడేది:** 2 **సబ్జెక్ట్ ల్యాబ్- గణితం:** 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్‌ఇఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

ఉత్తమ నియోజకవర్గాలుగా ఖేడ్, జహీరాబాద్

నారాయణఖేడ్, న్యూస్‌టుడే: సంచార పశువైద్యంలో రాష్ట్రస్థాయిలోనే నారాయణఖేడ్, జహీరాబాద్ నియోజకవర్గాలు ఉత్తమ గుర్తింపు సాధించాయని 108 సంచార పశువైద్యశాల సేవల జిల్లా సమన్వయకర్త సురేష్‌కుమార్, మేనేజరు జాన్‌షాహేద్ అన్నారు. మంగళవారం వారు ఖేడ్‌కు వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. డిసెంబరు నెలకు సంబంధించి సంచార పశువైద్యశాలల ద్వారా అత్యధికంగా సేవలు అందించిన నియోజకవర్గాలుగా ఆరు ఎంపికయ్యాయని తెలిపారు. అందులో జిల్లాకు సంబంధించి నారాయణఖేడ్, జహీరాబాద్ ఉన్నాయన్నారు. రాష్ట్ర పశువైద్య శాఖ అధికారులు ప్రకటించిన వివరాల ప్రకారం జహీరాబాద్‌లో 1,650 పశువులకు, నారాయణఖేడ్‌లో 1,627 పశువులకు చికిత్సలు అందించారన్నారు. ఈ సందర్భంగా ఖేడ్ సంచార పశువైద్యశాల వైద్యురాలు శివమంగల్, వెటర్నరీ సహాయకులు శ్రీకాంత్, సిబ్బంది అమర్, ప్రవీణ్‌ను వారు అభినందించారు.



ఖేడ్ సిబ్బందిని అభినందిస్తున్న అధికారులు

సమన్వయంతో పని చేద్దాం

సిద్దిపేట టౌన్: సిద్దిపేట, జనగామ జిల్లాల మహిళా, శిశు సంక్షేమ రీజనల్ ఆర్గనైజర్ బూర విజయను జిల్లా సంక్షేమ అధికారి జరీనాబేగం, బాలల సంరక్షణ అధికారి భాస్కర్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమన్వయంతో పని చేసి ఉత్తమంగా నిలవాలని కోరారు. బంగారు తెలంగాణ నిర్మాణానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. అధికారులు జహీర్, ఇంద్రారెడ్డి, నిర్మల, సరిత, నాగయ్య తదితరులు ఉన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
- ★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్లో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: ENT (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా) రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్టిక్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

SVBC — ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు — ఉదయం: 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటీ ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

మా — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

జెమిని — ఉదయం: 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

HBO — ఉదయం: 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

సమస్యాత్మక భూముల్లో వరి సాగు



రబీ సీజన్‌లో బావులు, బోర్ల కింద సాగుచేసే వరిపైరు చౌడు ఉన్న భూముల్లో సరిగా నిలదొక్కుకోలేక ఎర్రబడి ఎదుగుదల లోపిస్తుంది. ఇలాంటి భూముల్లో వరి నాటుకు ముందు సరైన మెలకువలు పాటిస్తే సమస్యను అధిగమించి మంచి దిగుబడులు పొందవచ్చని కేవీకే శాస్త్రవేత్త టి.యాదగిరిరెడ్డి సూచించారు.

మెలకువలు: ఈ భూముల్లో నీరు ఇంకే స్వభావం తక్కువ కాబట్టి పొలం చుట్టూ మురుగునీరు వెళ్లడానికి కాల్వలు ఏర్పాటు చేసుకోవాలి. మట్టిపరీక్ష చేయించి అవసరం మేరకు జిప్సం వాడాలి. సున్నం పాలు ఎక్కువగా ఉంటే గంధకం వేసుకోవాలి. పచ్చిరొట్ట పైర్లు వేసి పూత సమయంలో నేలలో కలియదున్నాలి. రబీలో అవకాశం లేని చోట కంపోస్టు ఎరువులు వేసుకోవాలి. లేదా పశువుల ఎరువు ఉంటే ఎక్కువగా వేసుకోవచ్చు. భూమిని ఎక్కువగా దమ్ము చేయకూడదు. ఎక్కువ సార్లు దమ్ముచేస్తే పొలం బుడుగెత్తి మొక్కలు సరిగా నిలదొక్కుకోలేవు. ముదురు నారు నాటుకోవాలి. దగ్గర దగ్గరగా నాటుకోవాలి. కుదురుకు కనీసం 4 మొక్కలు నాటుకోవాలి. మొక్క తొలిదశలో, పొట్ట దశలో లవణాల వల్ల వరి మొక్కలకు హాని కలుగుతుంది కాబట్టి నీరు ఎక్కువగా పెట్టాలి. అప్పుడప్పుడు పాత నీరు తీసేస్తూ కొత్త నీరు పెట్టాలి. చెరకు కర్మాగారాల నుంచి వ్యర్థ పదార్థాలను తెచ్చి జిప్సమ్‌కు బదులుగా వాడుకోవచ్చు. ఎకరాకు 1 టన్ను ప్రెస్ మడ్‌ను వేసుకోవచ్చు. ఈ భూమిలో జింక్ లోపం బాగా కన్పిస్తుంది. కాబట్టి ఎకరానికి 20 నుంచి 40 కిలోల జింకు సల్ఫేట్ వేసుకోవాలి. పైపాటుగా పైరుపై జింక్‌లోపం గమనిస్తే లీటరు నీటికి 2 గ్రాముల జింక్‌సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకుని జింక్ లోపాన్ని నివారించుకోవచ్చు. భూసార పరీక్షలకు అనుగుణంగా రసాయనిక ఎరువులు వాడాలి. భాస్వరం, సూపర్‌ఫాస్ఫేట్ రూపంలో వేయాలి. ఇందులో కాల్షియం, గంధకం ఉండి చౌడు విరగడానికి ఉపయోగపడుతుంది. పాలచౌడు నేలలైతే మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయకూడదు. రైతులు సమస్యాత్మక భూముల్లో సాగు చేసేటపుడు వరి రకాలను ఎంచుకోవడం లోనూ జాగ్రత్తలు పాటించాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

వ్యాధి సోకిన జీవాలకు చికిత్స



జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని సంగారెడ్డి జిల్లా పశుసంవర్థక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ రామారావు రాథోడ్ తెలిపారు.

★ సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.

★ వ్యాధి సోకినప్పుడు యాంటిబయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.

★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.

★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.

★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.

★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రంచేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్ల పైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.

★ జీవాలు వ్యాధులకు గురయినప్పుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడుఉప్పు, కొద్దిగా బెల్లంకలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.

★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. యాంటిబయాటిక్ మందులను వాడటం ప్రారంభిస్తే 3-5 రోజుల పాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో వేరే యాంటిబయాటిక్ వాడకూడదు.

★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాల



నారాయణ ఐఏఎస్ అకాడమీ

ఎదురులేని సర్దార్ పటేల్

☛ డిఫెండింగ్ ఛాంపియన్ విజయం

☛ స్ప్రైట్ ఈసీసీ కప్-2017

ఈనాడు, హైదరాబాద్: స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ (ఈసీసీ) కప్- 2017లో డిఫెండింగ్ ఛాంపియన్ సర్దార్ పటేల్ కళాశాలకు ఎదురులేకుండా పోయింది. నారాయణ విద్యాసంస్థల సహకారంతో జరుగుతున్న ఈ టోర్నీలో ఎస్.పి.కళాశాల ముందంజ వేసింది. మంగళవారం ప్రసాద్ మైదానంలో జరిగిన సీనియర్స్ మ్యాచ్‌లో ఎస్.పి.కళాశాల 15 పరుగుల ఆధిక్యంతో హిందీ మహావిద్యాలయపై విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్.పి.కళాశాల 10 ఓవర్లలో 3 వికెట్లకు 107 పరుగులు చేసింది. వినీత్‌రెడ్డి (38; 24 బంతుల్లో 4x4, 2x6) రాణించాడు. బదులుగా హిందీ మహావిద్యాలయ 10 ఓవర్లలో 3 వికెట్లకు 92 పరుగులు చేసింది.

రాణించిన ప్రేమ్, భీమ్: డానియెల్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో లాల్ బహదూర్ డిగ్రీ కళాశాల 13 పరుగుల ఆధిక్యంతో ప్రభుత్వ డెంటల్ కళాశాలపై గెలుపొందింది. టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్ చేసిన లాల్ బహదూర్ కళాశాల 10 ఓవర్లలో ఒక వికెట్‌కు 78 పరుగులు సాధించింది. ప్రేమ్ (38 నాటౌట్; 32 బంతుల్లో 2x4, 2x6) మెరిశాడు. అనంతరం ప్రభుత్వ కళాశాల 10 ఓవర్లలో 6 వికెట్లకు 65 పరుగులకే చేయగలిగింది. లాల్ బహదూర్ బౌలర్ భీమ్ (3/6) మూడు వికెట్లతో రాణించాడు.

చెలరేగిన గురు, అయూబ్: గురు (55; 27 బంతుల్లో 6x4, 3x6), అయూబ్ (46; 18 బంతుల్లో 4x4, 3x6) చెలరేగడంతో విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ (వీజేఐఏఎస్) 71 పరుగుల ఆధిక్యంతో విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (వీఐటీఎస్)పై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన వీజేఐఏఎస్ 10 ఓవర్లలో 5 వికెట్లకు 116 పరుగులు చేసింది. గురు, అయూబ్ సత్తాచాటారు. బదులుగా వీఐటీఎస్ 10 ఓవర్లలో 5 వికెట్లకు 45 పరుగులు చేసింది. వీజేఐఏఎస్ బౌలర్ అవినాష్ (3/2) మెరిశాడు.



గురు (55)

★ **సీనియర్స్:** ★ **అనురాగ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ (సీవీఎస్ఆర్):** 84/1 (భరత్ 28 నాటౌట్, వినీత్ 23), **మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 71/4 (రాకేశ్ 26, అఖిల్ 2/14, మణిదీప్ 1/6), ★ **విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్:** 116/5 (గురు 55, అయూబ్ 46, రాంచందర్ 2/10), **విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్:** 45/5 (రాము 11 నాటౌట్, అవినాష్ 3/2), ★ **లాల్ బహదూర్ డిగ్రీ కళాశాల:** 78/1 (ప్రేమ్ 38 నాటౌట్, మల్లేష్ 21, భువన్ 1/13), **ప్రభుత్వ డెంటల్ కళాశాల:** 65/6 (శ్రీమంత్ 19, పవన్ 13, భీమ్ 3/6), ★ **నారాయణ ఐఏఎస్ అకాడమీ:** 110/5 (మోహన్ 27, తరుణ్ 27 నాటౌట్, సాయికుమార్ 15, రాహుల్ సాగర్ 2/13, తరుణ్ 1/14), **కేశవ్ మెమోరియల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 56/7 (రాహుల్ సాగర్ 10, కృష్ణ 10 నాటౌట్, ప్రదీప్ 2/6, హర్ష 2/7), ★ **సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల:** 65/6 (నిరంజన్ 16, అనికేత్ 21, ప్రవీణ్ 1/7, వివేక్ 1/11, సతీశ్ 1/11), **హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్:** 66/4 (సతీశ్ 22, వినయ్ 2/21, అనికేత్ 1/6), ★ **మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్:** 72/5 (లోహిత్ 22, ఆకాశ్ తివారి 17, ప్రసన్న 2/8, సాయి భాస్కర్ 1/9), **డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాల:** 73/4 (విజయ్ 23, దినేశ్ 14, అరవింద్ 11, రాకేశ్ 2/12, ప్రశాంత్ 1/8, కుమార్ 1/11), ★ **సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 83/9 (విష్ణు నాయక్ 38, అక్షయ్ 13, సాయికుమార్ 2/9, అక్షయ్ 2/15, మధు 2/17), **నిజాం కళాశాల:** 86/3 (సాయి కుమార్ 23 నాటౌట్, అక్షయ్ 23, ప్రణయ్ 1/14, సుమన్ 1/18), ★ **అవంతి కళాశాల:** 77/8 (హరీశ్ 16, నజీం 12, హేమంత్ 3/17, హర్షిత్ 2/11, శ్రీరాజ్ 2/14), **శ్రీచైతన్య డిగ్రీ కళాశాల:** 79/6 (తరుణ్ 11, విజయ్ 10 నాటౌట్, పురుషోత్తం 10, అభిషేక్ 3/19, గౌతమ్ 2/4), ★ **శ్రీఇందు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 74/5 (అఖిల్ 19 నాటౌట్, కల్యాణ్ 13, మణిదీప్ 12, అర్షద్ 2/11, అంకిత్ 2/15, వివేక్ 1/19), **అరోరా కళాశాల:** 76/4 (అర్షద్ 32, మహేశ్ 24 నాటౌట్, నాగార్జున 2/14, సాయికిరణ్ 1/13, శివ సాయి 1/21), ★ **సర్దార్ పటేల్ కళాశాల:** 107/3 (వినీత్‌రెడ్డి 38, చందన్ సహాని 15 నాటౌట్, భగత్‌వర్మ 15, విశాల్ 2/9, ఫజల్ 1/27), **హిందీ మహావిద్యాలయ:** 92/3 (మహ్మద్ తాహా 34, వరుణ్‌గౌడ్ 28, కృపాచరణ్ 19, భగత్ 2/19, భరత్‌రాజ్ 1/7)

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు

1. జి.సరిత, మందమర్రి; 2. కె.స్వరూప, సెంటెనెరీ కాలనీ, పెద్దపల్లి; 3. కె.లావణ్య, నిజామాబాద్; 4. ఎస్.ఆకాంక్ష, నారాయణఖేడ్; 5. కె.కరుణ, హైదరాబాద్; 6. ఎం.నిరోష, మందమర్రి; 7. కె.వరలక్ష్మి, హైదరాబాద్, 8. ఎస్.సరస్వతి, గోపాల్‌పూర్; 9. ఎస్.స్రవంతి, భూపాలపల్లి; 10. స్వప్న, హన్మకొండ. విజేతల వివరాలను ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

లక్ష్య నిర్దేశాన్ని పూర్తి చేయండి



మాట్లాడుతున్న ఆర్‌డీఎంఏ ప్రాంతీయ అధికారి షాహిద్ మసూద్

జోగిపేట టౌన్, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ కింది నిర్మిస్తున్న శౌచాలయాలను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని హైదరాబాద్ ఆర్‌డీఎంఏ ప్రాంతీయ అధికారి షాహిద్ మసూద్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన అందోలు-జోగిపేట నగర పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా మాట్లాడారు. శౌచాలయాలలకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. శౌచాలయాల కోసం వచ్చిన దరఖాస్తులెన్ని? ఇప్పటి వరకు ఎన్ని పూర్తయ్యాయి? ఇంకా కావాల్సినవి ఎన్ని? నిర్మించుకున్న శౌచాలయాలకు బిల్లుల చెల్లింపులపై తీరుతెన్నులను ఇన్‌ఛార్జి కమిషనర్ అంబటి రాజేశ్వర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్స్ సభ్యులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గతంలో నిర్మించుకున్న శౌచాలయాలకు బిల్లులు ఇంకా చెల్లింపులు కాలేవని? కారణం ఏమిటిని పలువురు ఆయన ప్రశ్నించారు. ఒక్కొక స్టేజ్‌లో చిత్రాలను తీయాల్సి ఉండగా ఒకేసారి ఫొటోలు తీయడం, సాంకేతిక కారణంగా కొన్నింటి బిల్లులు నిలిచిపోయాని వాటిన్ననింటిని సీడీఎంఏ దృష్టికి తీసుకొని వెళ్లనున్నట్లు ఆయన సమాధానమిచ్చారు. త్వరితగతిలోనే మిగిలిని శౌచాలయాలకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి బిల్లులు చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ ప్రత్యేక అధికారిణి సుజాత ఉన్నారు.

జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి



పాలనాధికారిణికి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా అధికారులు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని పాలనాధికారి భారతి హొళికెరి అధికారులకు సూచించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్‌లో ఆమె కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త పాలనాధికారి నగేశ్, డీఆర్వో రాములు, జిల్లా అధికారులు కోటాజీ, సుధాకర్, జ్యోతి పద్మ, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మినారాయణ, జయరాజ్ పాలనాధికారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పాలనాధికారి మాట్లాడుతూ గత సంవత్సరంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు సాధించడంలో జిల్లాలోని అధికారులు, ఉద్యోగులు కృషిచేశారని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా అదే స్ఫూర్తితో పని చేయాలని సూచించారు. రెవెన్యూ ఉద్యోగులు భూ దస్త్రాల ప్రక్షాళనను విజయవంతంగా పూర్తిచేశారని అభినందించారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్యాంరావు, కార్యదర్శి నరేందర్, బాధ్యులు జెల్ల సుధాకర్, నాగరాజు గౌడ్, భట్టి రమేశ్, ప్రభాకర్ తదితరులు పాలనాధికారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

దైనందిని ఆవిష్కరణ

రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం రూపొందించిన దైనందినిని పాలనాధికారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మనోహన్ చక్రవర్తి, కార్యదర్శి మహేందర్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు మహేందర్, కోశాధికారి చరణ్‌సింగ్, తహసీల్దార్ యాదగిరి పాలనాధికారి, జేసీ, డీఆర్వోలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షులు కిషన్, కార్యదర్శి మహబూబ్, అసోసియేట్ అధ్యక్షులు తాజొద్దీన్, కోశాధికారి శ్రీహరి పాలనాధికారి భారతి హొళికెరి, జేసీ, డీఆర్వోలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కేంద్రం నిర్ణయంపై వైద్యుల ఆందోళన

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: భారతీయ వైద్యమండలి (ఎంసీఐ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నేషనల్ మెడికల్ కౌన్సిల్ కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ మెదక్‌లో వైద్యులు ఆందోళన బాట పట్టారు. అత్యవసర సేవలు మినహా... ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు వైద్యసేవలను నిలిపివేశారు. ఐఎంఏ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట వైద్యులు నిరసన తెలిపారు. అనంతరం పాలనాధికారి భారతి హొళికెరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ మెదక్ శాఖ ఉపాధ్యక్షులు పి.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి నవీన్‌కుమార్ మాట్లాడుతూ ప్రతిపాదిత బిల్లులో వైద్యుల పాత్రను పరిమితం చేయడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర దేశాల్లో చదివి ఇక్కడకు వచ్చిన వారికి స్క్రీనింగ్ టెస్టు ఎత్తివేసి, ఇక్కడ కష్టపడి ఎంబీబీఎస్ చదివిన వారికి స్క్రీనింగ్ టెస్టు నిర్వహిస్తామనడాన్ని వారు ఖండించారు. ఆయుర్వేదం, యునాని, హోమియో వైద్యులు ఏడాది బ్రిడ్జి కోర్సు చేస్తే ఎంబీబీఎస్ వైద్యులతో సమానంగా పరిగణించాలన్న కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు రమణాచారి, మహేశ్ పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన అధికారులు

మద్దికుంట, సదాశివపేట, న్యూస్‌టుడే: మద్దికుంట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం విద్యాశాఖ అధికారులు కె.విజయకుమార్, గణేష్‌రావు సందర్శించారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ప్రధానోపాధ్యాయులు రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

★ **సమస్య:** రాంనగర్‌లో మురుగు కాలువ ఆక్రమించి నిర్మాణం చేపడుతున్నారు. పురపాలక అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. స్పందించి సమస్య పరిష్కరించేలా చూడాలి. **– అహ్మద్, స్థానికుడు**

సమాధానం: ఈ విషయం మా దృష్టికి వచ్చింది. వెంటనే సిబ్బందిని పంపి అక్రమ నిర్మాణాలు నిలిపివేయిస్తాం.

– లక్ష్మీనారాయణ, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి

★ **సమస్య:** గణేష్ నగర్‌లో మురుగు కాలువలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. ఇళ్ల మధ్యే మురుగు చేరి దుర్గంధంతో తీవ్ర ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి కాలువలు నిర్మించి సమస్య పరిష్కరించాలి.

– అడివప్ప, స్థానికుడు

సమాధానం: మురుగు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. ప్రతిపాదనలు రూపొందించాం. వెంటనే నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.

– హనుమంతరావునాయక్, పురపాలక డీఈఈ

సమస్యల దర్పణం

రోడ్డుకు మరమ్మతు చేయండి

సంగారెడ్డి మున్సిపాలిటీ, న్యూస్‌టుడే

వివిధ పనుల నిమిత్తం 4వ వార్డు పరిధిలోని భవాని నగర్‌లోని ప్రధాన రహదారి తవ్వారు. రోడ్డుకు మరమ్మతులు చేయకుండా మట్టిని అలాగే నింపారు. గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేయించాలని అధికారులకు విన్నవించినా స్పందించడం లేదు. ఇప్పటికైనా స్పందించి గుంతలు పూడ్చి రోడ్డుకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



భవానీ నగర్‌లో రోడ్డును తవ్వారిలా...

- పురపాలక ఎఈ సుమంత్ వివరణ: రోడ్డును పరిశీలించి మరమ్మతు చేయించేలా చర్యలు తీసుకుంటాం.

మురుగు కాలువ నిర్మించండి

శాంతి నగర్‌లో మురుగు కాలువ సగం వరకు నిర్మించి వదిలేశారు. దీంతో ఇళ్లలో వినియోగించిన వ్యర్థపు నీరు రోడ్డుపైకి చేరి దుర్గంధంగా మారుతోంది. కొద్ది పాటి దూరం కాలువ నిర్మిస్తే సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. అధికారులు మాత్రం ఇదేమి పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా స్పందించి కాలువ పూర్తిగా నిర్మించేలా చూడాలి.



శాంతి నగర్‌లో సగం వరకు నిర్మించి వదిలేసిన కాలువ

పురపాలక డీఈఈ హనుమంతరావునాయక్ వివరణ: మురుగు కాలువ పూర్తిగా నిర్మించేలా చూడాలని వర్క్ ఇన్స్‌పెక్టర్‌ను ఆదేశిస్తా.

ప్రమాదకరంగా కల్వర్టు

ప్రధాన రహదారికి ఆంధ్రాబ్యాంకు పక్క వీధికి వెళ్లే కల్వర్టు ప్రమాదకరంగా మారింది. రెండేళ్లుగా ఇలా ప్రమాదంగా ఉన్న అధికారులు ఏనాడు పట్టించుకోలేదు. రాత్రి సమయంలో కార్లు తరచుగా కల్వర్టులో దిగుతున్నాయి. కొద్దిపాటి మరమ్మతులు చేయిస్తే కల్వర్టు బాగు చేయించే అవకాశం ఉంది. బాగు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

కౌన్సిలర్ బిపాషా వివరణ: కల్వర్టు ప్రమాదకరంగా ఉన్నది వాస్తవమే. అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతు చేయిస్తాం.



ప్రధాన రహదారి పక్కనే కల్వర్టు

రోడ్డుపైకి మురుగు

శాంతి నగర్ నుంచి నాల్‌సాబ్‌గడ్డకు వెళ్లే రోడ్డుపై రెండోపక్క వీధిలో మురుగు కాలువలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్లు గుంతలమయం కావడంతో మురుగు నీరు చేరి దుర్గంధం వెదజల్లుతోంది. దోమల బెడద ఎక్కువగానే ఉంది. మురుగు కాలువలు, సీసీ రోడ్లు నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

డీఈఈ హనుమంతరావు వివరణ: వర్క్ ఇన్స్‌పెక్టర్లను పంపి ప్రతిపాదనలు తయారు చేయిస్తాం. వాటిని కౌన్సిల్ అనుమతితో పనులు చేయిస్తాం.



నాల్‌సాబ్‌గడ్డలో రోడ్డుపైకి చేరిన మురుగు

ఆధ్యాత్మికం

సంగారెడ్డి మున్సిపాలిటీ: ★ బైపాస్ రహదారిలోని నూతన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు, రాత్రి 7.30 గంటలకు భజన, పడిపూజ జరుగుతుందని పేర్కొన్నారు.

★ హరిహరపుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సమితి కార్యాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు సమితి కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం అభిషేకాలు, రాత్రి 7.30 గంటలకు పడిపూజ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



అనంతసాగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న టీ-మాస్ సభ్యులు

అనంతసాగర్, కొండాపూర్: గ్రామ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీ-మాస్ జిల్లా స్టీరింగ్‌కమిటీ సభ్యులు యాదగిరి ఆరోపించారు. మంగళవారం మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో ఇంటింటా తిరిగి సమస్యలపై సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైయాయన్నారు. రెండుపడకల ఇళ్లు, దళితులకు మూడెకరాల భూపంపిణీ చేయడం లేదన్నారు. గ్రామాల్లో వీధిదీపాలు ఏర్పాటు చేయకపోవడం, మురుగుకాల్వలు, సీసీ రహదారులు పూర్తి స్థాయిలో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామచందర్, అధ్యక్షులు అసీఫ్‌అలీ, నేతలు రాజయ్య, బాబురావు, ప్రవీన్, వెంకన్న, అమృతమ్మ, లక్ష్మి, పాపమ్మ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మద్దతుధర కల్పించాలి

మందాపూర్, (కొండాపూర్): రైతులు పండించిన పంటకు మద్దతుధర లేక ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ ఐకాస జిల్లా కన్వీనర్ బీరయ్యయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం రైతు అధ్యయన యాత్ర మందాపూర్ గ్రామంలో టీఐకాస ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. టీఐకాస డివిజన్ కన్వీనర్ తుల్జారెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడి రాని పరిస్థితి ఉందన్నారు. అనంతరం గ్రామ రైతు కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గోపాల్, ఉపాధ్యక్షులుగా శాంతయ్య, జానయ్య, ప్రధాన కార్యదర్శిలుగా లాలయ్య, సిద్దయ్య, ప్రచార కార్యదర్శిలుగా రాములు, పద్మమ్మను ఎన్నుకున్నారు. సదస్సులో మండల కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



మందాపూర్‌లో రైతు అధ్యయన యాత్రలో పాల్గొన్న నేతలు, రైతులు

కూరగాయల ధరలు

సంగారెడ్డి మున్సిపాలిటీ, న్యూస్‌టుడే: స్థానిక మార్కెట్‌లో కూరగాయల ధరలు(మంగళవారం) కిలో ఒక్కింటికి రూపాయల్లో టమాటా-10, వంకాయ-30, నల్లవంకాయ-30, బెండ-30, సన్నమిర్చి-30, దొడ్డు మిర్చి-40, కాకర-40, బీర-40, క్యాబేజీ-40, క్యారెట్-40, బీర్నిస్-32, దొండ-40, ఆలూ-20, ఉల్లి-30, చిక్కుడు-40, గోరుచిక్కుడు-40, పాపిడి చిక్కుడు-40, చామ-40, బుడిమ-30, దోస-30, బీట్‌రూట్-40, కీర-30, చింత పండు-120, క్యాప్సికం-40, అల్లం, ఎల్లిగడ్డ-80, కొత్తిమీర-2 (కట్ట), పాలకూర-2 (కట్ట), పుదీన-2 (కట్ట), కరివేపాకు-2 (కట్ట).

కాలమానిని ఆవిష్కరణ



మల్కాపూర్‌లో పీఆర్టీయూ కాలమానిని ఆవిష్కరణలో ఎంపీపీ



టీపీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణలో పాల్గొన్న ఎంఈఓ, సంఘం నేతలు

మల్కాపూర్, కొండాపూర్: తెలంగాణ పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని మంగళవారం మల్కాపూర్ శివారులోని ఫంక్షన్ హాల్‌లో కొండాపూర్ ఎంపీపీ మాక్యం విఠల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ భీంసింగ్ ప్రధానోపాధ్యాయులు పెంటారెడ్డి, విజయ్‌కుమార్, పండరీనాయక్, యాదగిరి, పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు శాంతికుమార్, దామోదర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.ప్రభు, సంగయ్య, సంఘం నేతలు పాల్గొన్నారు.

తొగర్‌పల్లి కొండాపూర్: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని మంగళవారం తొగర్‌పల్లి ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈఓ భీంసింగ్ ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 11వ పీఆర్‌సీ ఏర్పాటు చేయాలన్నారు. సర్వీస్‌రూల్స్‌పై ఉన్న ఇబ్బందులను తొలగించి ఉమ్మడి సర్వీస్ నిబంధనలను అమలు చేసి పదోన్నతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కొండాపూర్ ప్రధానోపాధ్యాయులు పండరీనాయక్, టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు సంగ్‌శెట్టి, లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింలు, మల్లేశం, లక్ష్మీనారాయణ, రాజు, విజయలక్ష్మి, విజయ్‌కుమార్, హరిసింగ్, కవిత తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఖజానా శాఖ కార్యాలయంలో కేకు కోస్తున్న డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, పాల్గొన్న ఉద్యోగులు



జిల్లా పంచాయతీ అధికారికి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

- న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

వెంకటాపూర్, సదాశివపేట: సోమవారం రాత్రి విద్యుదాఘాతంతో వ్యక్తి మరణించారు. సదాశివపేట సీఐ సురేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కూరగాయల నర్సింలు(33) రాత్రి మోటార్ సైకిల్‌పై బండ్లబాటన సదాశివపేట పట్టణానికి వస్తున్నారు. పట్టణ శివారులో విద్యుత్తు తీగలు తెగిపడి ఉన్నాయి. వాటిని గమనించకుండా వెళ్లడంతో విద్యుదాఘాతానికి గురై మరణించాడన్నారు. మృతుడికి భార్య జ్యోతి ముగ్గురు పిల్లలు ఉన్నారన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మరణించిన మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటామని ట్రాన్స్‌కో ఏడీ శ్రవణ్‌కుమార్ తెలిపారు.

సంగారెడ్డి

అంధులకు అక్షరప్రదాత లూయీ బ్రెయిలీ

సంగారెడ్డి టౌన్: అంధుల అక్షరప్రదాత లూయీ బ్రెయిలీ జయంతి వేడుకలు ఈనెల 4న జరగనున్నాయి. ఉదయం 10 గంటలకు స్థానిక జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో నిర్వహిస్తామని జిల్లా సంక్షేమాధికారి మోతి ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్తు సమావేశ మందిరం నుంచి జిల్లా గ్రంథాలయంలోని బ్రెయిలీ విగ్రహం వరకు ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు.

వృత్తిలో రాణిస్తూ.. ప్రవృత్తిలో రాటుదేలి...

సంగారెడ్డి అర్బన్: వృత్తిలో రాణిస్తూనే మరో వైపు ప్రవృత్తిలో రాటు దేలాడు. చేతి నుంచి అబ్బుర పరిచేలా చిత్రాలు వేస్తున్నారు. ఆ చిత్రాలు చూపరులను కట్టి పడేస్తున్నాయి. వివిధ బొమ్మలు వేస్తూ అందరిచేత శభాష్ అనిపించేకునేలా శ్రమిస్తున్నారు. పనిచేసే సమయంలో ఖాళీ దొరికితే చిత్రాలు వేస్తుంటారు. ఆ చిత్రాలతో తోటి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకూ అభినందనలు అందుకుంటున్నారు. ఆయనే సంగారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో పని చేస్తున్న ఆపరేటర్ బీల్యానాయక్. సంగారెడ్డి పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్-2లో విద్యుత్ ఆపరేటర్‌గా బీల్యానాయక్ విధులు నిర్వహిస్తున్నారు. గత 12ఏళ్లుగా ఆపరేటర్‌గా కాంట్రాక్టు పద్ధతిపై పని చేస్తున్నారు. తన కుమారుడు ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నాడు. కుమారుడికి తాను ఇచ్చిన చిత్రాలు వాళ్ల పాఠశాల గదిలో అధ్యాపకులు భద్రపరిచారని బీల్యా నాయక్ తెలిపారు.


చిత్రాలు వేస్తున్న బీల్యా నాయక్


సబ్ స్టేషన్‌లో ఆపరేటర్‌గా పని చేస్తూ..

కాలమానిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే


తెరాసవి కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి అర్బన్: తెరాస యువజన విభాగం పట్టణ అధ్యక్షులు శ్రవణ్‌రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానిని (క్యాలెండర్)ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యువత అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. అదే తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా మార్చేందుకు యువత శ్రమించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెరాసవి జిల్లా నాయకులు కొత్తపల్లి శ్రీకాంత్, అన్వేశ్, మోహన్ సింగ్, రాజు నాయక్, వీరేశ్‌చారి, వాజిద్, సంతోష్ యాదవ్ పాల్గొన్నారు.

గుండెపోటుతో కార్మికుడి మృతి

మల్కాపూర్, కొండాపూర్: పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడు గుండెపోటుతో మృతిచెందాడు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై బాలస్వామి కథనం ప్రకారం ఎమ్ఆర్ఎఫ్ పరిశ్రమలో కార్మికునిగా పనిచేస్తున్న లింగాచారి (43) ఎమ్ఆర్ఎఫ్ కాలనీలో ఉంటున్నాడు. భార్య యుసుఫ్‌గూడలోని తల్లిదండ్రుల వద్దకు గతేడాది డిసెంబరు 31న వెళ్లింది. లింగాచారి చరవాణిలో స్పందించకపోవడంతో అనుమానం వచ్చి పక్కింటి వారికి సమాచారం ఇవ్వగా వారు ఇంట్లోకి వెళ్లి చూసేసరికి మృతిచెందినట్లు గుర్తించారు. వీరికి సంతానం లేరు. గుండెపోటుతో మృతిచెందినట్లు భార్య మంగాదేవి మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

కనులపండువగా మహాపడి పూజ

గొల్లపల్లి, కొండాపూర్: మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామం గీతామందిరం ఆవరణలో మంగళవారం అయ్యప్ప మహాపడిపూజ కనులపండువగా జరిగింది. గురుస్వాములు మోహన్, శేఖర్ ఆధ్వర్యంలో 18 మెట్లను ఏర్పాటుచేసి అందంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. శంకర్‌పల్లి శభరిషాభజన మండలి సభ్యులు భక్తి పాటలు పాడారు. ప్రత్యేక పూజల్లో సర్పంచి స్వరూప, పీఏసీఎస్ అధ్యక్షులు చంద్రయ్య, తెరాస మాజీ మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, అయప్ప స్వాములు రాములుగౌడ్, భరత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాసచారి, రవికుమార్, రమేశ్‌గౌడ్, హనుమాన్ మందిరం కమిటీ అధ్యక్షులు విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలో పాల్గొన్న స్వాములు

యూడైస్‌ను పకడ్బందీగా తయారు చేయాలి


కేక్ కోస్తున్న జిల్లా విద్యాధికారిణి విజయకుమారి

సంగారెడ్డి మున్సిపాలిటీ: పాఠశాల సమాచారాన్ని సేకరించే యూ డైస్‌ను పకడ్బందీగా తయారు చేయాలని జిల్లా విద్యాధికారిణి ఐ.విజయ కుమారి అన్నారు. మంగళవారం పోతిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు, సమస్యలు, విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, కావాల్సిన సదుపాయాలను వివరంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల మధ్య కేక్ కోసి నూతన సంవత్సర వేడుకలు జరిపారు..

ప్రత్యేక ప్రార్థన దినం విజయవంతం చేయండి


గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న క్రైస్తవులు

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: భారతదేశం, తెలంగాణ రాష్ట్రం కోసం చేపట్టనున్న ప్రత్యేక ప్రార్థన దినం సభ ఈనెల 5న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరగనుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాక్ చర్చి పాస్టర్ ఏసుపాల్ కోరారు. మంగళవారం మండల కేంద్రమైన కంది రాక్ చర్చిలో సభకు సంబంధించిన గోడపత్రిక, కరపత్రికను ఆవిష్కరించారు. సభకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులతో పాటు డాక్టర్ బిల్లి గ్రహమ్ కుమార్తె అన్ని గ్రహమ్ లక్ష్ హాజరవుతారని తెలిపారు. ఆవిష్కరణ సమావేశంలో పాస్టర్లు షోలేమురాజు, కుమార్, అమృత్ రాజ్, వీరయ్య, పాల్గొన్నారు.

పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు


పాఠశాల ఆవరణలో ముగ్గులు వేస్తున్న విద్యార్థులు


విద్యార్థికి కేక్ తినిపిస్తున్న ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ

మద్దికుంట, సదాశివపేట: మద్దికుంట ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు పాఠశాల ఆవరణలో వివిధ రంగుల ముగ్గులు వేసి అలంకరించారు. బాలికల చదువు గురించి చక్కని కవితలు రాసి ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం కేక్ కోశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు సురేష్, రామలక్ష్మి, నాగేశ్వరి, ఉమాదేవి, ప్రగతి, మధుకర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

సమ్మె జయప్రదం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న రాజయ్య

సంగారెడ్డి టౌన్: స్కీంల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 17న దేశవ్యాప్త సమ్మెలో స్కీంవర్కర్లందరూ పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, కిషన్‌రావు, రాందాసు, జయరాజు పాల్గొన్నారు.

హామీలు అమలుచేయాలి

సంగారెడ్డి టౌన్: ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని టీమాస్ జిల్లా కమిటీ సభ్యులు జయరాజు డిమాండ్ చేశారు. టీమాస్ పోరం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. పాలకులు మారుతున్నా ప్రజల సమస్యలు తీరడం లేదన్నారు. సమస్యల పరిష్కారంపై ఇప్పటికైనా స్పందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, మల్లేశ్వరీ, యాదవరెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

టీయూపీఎస్ ప్రధాన కార్యదర్శిగా కళావతి

ఐడీఏ బొల్లారం, జిన్నారం: ఐడీఏ బొల్లారం తెలంగాణ ప్రైవేటు ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శిగా సీ కళావతిని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనంపల్లి కమల్ నియామకపత్రాన్ని మంగళవారం అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రమీల పాల్గొన్నారు.

అందోలు

4న మండల సర్వసభ్య సమావేశం

జోగిపేట, న్యూస్‌టుడే: ఈనెల 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో అందోలు మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అధ్యక్షురాలు విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి మండల పరిధిలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

బడుగు బలహీన వర్గాలకు చేయూత

న్యూస్‌టుడే, జోగిపేట

సాయం కోసం ఎదురు చూస్తున్న బడుగు బలహీన వర్గాల వారికి మేమున్నామంటూ ఉచితంగా సేవలందిస్తున్నారు జోగిపేట లయన్స్ క్లబ్ సభ్యులు. 1975లో జోగిపేట పట్టణంలో వైద్యుడు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో క్లబ్‌ను స్థాపించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు రక్తదాన శిబిరాలు, కంటి, డయాబెటిస్ పరీక్షలు, కంటి అద్దాలు, శస్త్ర చికిత్సలు వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. అన్ని వర్గాలకు చెందిన సుమారు 60 వేల మందికి తమ సేవలను అందించారు. వీరిలో 50 వేల మందికి సాధారణ వైద్య పరీక్షలు చేయగా.. 30 వేల మందికి కంటి పరీక్షలు, 25 వేల మందికి కంటి అద్దాలు, 5 వేల మందికి కంటి శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించారు. 42 ఏళ్లుగా క్లబ్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలపై కథనం...

60వేల మందికి సేవలు

క్లబ్ ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటి వరకు



జోగిపేట డిగ్రీ కళాశాలకు అందజేసిన కుట్టుమిషన్లు



కంటి అద్దాలు అందజేస్తున్న క్లబ్ సభ్యులు (పాతచిత్రం)

క్లబ్ రీజియన్ పరిధిలోని అందోలు, పుల్కల్, టేక్మాల్, వట్‌పల్లి, అల్లాదుర్గం తదితర మండలాల్లో కంటి వైద్య పరీక్షల క్యాంపులు నిర్వహించారు. ఇందులో సుమారు 60 వేల మందికి సేవలు అందించారు. వీరిలో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఉన్నారు. 5వేల మందికి కంటి శస్త్ర చికిత్సల ద్వారా, మరో 25 వేల మందికి అద్దాల ద్వారా చూపును ప్రసాదించారు. ఈ క్యాంపుల్లో నిరుపేదలనే ఎంపిక చేసుకొని తమ సేవలను అందిస్తున్నారు. ఒకరికి చూపును ప్రసాదించామంటే ఆ కుటుంబానికే వెలుగునిచ్చిన వారమవుతామన్నది క్లబ్ సభ్యుల భావన. కంటి శస్త్ర చికిత్సకు ఎంపికైన రోగులను క్లబ్ వారే ప్రత్యేకంగా ఓ వాహనాన్ని సమకూర్చి హైదరాబాద్ తీసుకెళ్తారు. బల్కంపేటలోని సరోజినీదేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ రవీంద్రగౌడ్‌కు చెందిన శంకర నేత్రాలయంలో శస్త్ర చికిత్సలు చేయిస్తారు. అక్కడ శస్త్ర చికిత్సల అనంతరం రోగికి మూడు నెలల పాటు ఉచిత పరీక్షలు నిర్వహిస్తూ మందులు అందజే

42 ఏళ్లుగా సేవల్లో లయన్స్ క్లబ్

స్తారు. అద్దాలు అవసరమైన వారికి అద్దాలు సైతం ఇస్తారు. అందోలు, వట్‌పల్లి, టేక్మాల్ మండలాల్లో ఇప్పటి వరకు సుమారు 10వేల మందికి రక్తనమూనా పరీక్షలతో పాటు విద్యార్థులకు నోటు పుస్తకాలు, పరీక్ష సామగ్రిలను అందజేశారు.

★ క్లబ్ తరపున జోగిపేటలో రెండు నెలలగా ఉచిత డయాబెటీస్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు డయాబెటీస్ ఉన్నట్లుగా నిర్ధారణ ఐతే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నారు. ఇప్పటి వరకు 250 మందికి డయాబెటీస్ పరీక్షలను నిర్వహించారు.

కుట్టు మిషన్లు అందజేత

లయన్స్ క్లబ్ తరపున స్థానిక ప్రభుత్వ నెహ్రూ మెమోరియల్ డిగ్రీ కళాశాలకు 5 కుట్టు మిషన్లను అందజేశారు. కళాశాలలోని బాలికలకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా కుట్టడం నేర్చుకునేందుకు ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో వాటిని అందజేశారు. దీంతో కుటుంబ పోషణకు దోహదపడుతుందని క్లబ్ సభ్యులు ఆశిస్తున్నారు. ప్రస్తుతం కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థులు కుట్లు, అల్లికల్లో మెలకువలు నేర్చుకుంటున్నారు. విద్యార్థులకు నేర్పేందుకు ఓ శిక్షకురాలిని సైతం క్లబ్ వారే ఏర్పాటు చేశారు. క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతోనే సాధ్యమైందని క్లబ్ అధ్యక్షుడు సుధాకర్ తెలిపారు. ఇకపై ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు.

హలో ఈనాడు

సమస్యలను తెలియజేయాల్సిన ఫోన్ నంబర్లు

పుల్కల్:	80085 73240
జోగిపేట, టౌన్:	80085 73242,
జోగిపేట :	80085 73541
రాయికోడ్:	80085 73243
మునిపల్లి:	80085 73244
టేక్మాలు:	80085 73246
రేగోడు:	80089 02845
అల్లాదుర్గం:	80089 02844

జోగిపేట, న్యూస్‌టుడే:

సమస్య: మండల పరిధిలోని సంగుపేట ఎస్సీ కాలనీలో మురుగు కాలువల నుంచి తీసిన చెత్తను తొలగించకపోవడంతో అపరిశుభ్రంగా మారింది. దీంతో పాటు ఇళ్ల మధ్య పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడం లేదు. దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నాం.
– రత్నయ్య, గ్రామస్థుడు సంగుపేట

సమాధానం: పరిశీలించి చెత్తను తొలగించేలా సిబ్బందిని ఆదేశిస్తాం. ఇకపై కాలువల నుంచి తీసిన మురుగును వెంటనే తొలగించేలా తగిన చర్యలు తీసుకుంటాం. **– శ్రీనివాసరావు, ఎంపీడీఓ అందోలు**

సమస్య: తాడ్మన్నూర్ గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద పలు భవనాలపై ఉన్న విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఎటువంటి ప్రమాదం సంభవించక ముందే తీగలను సరి చేస్తే మేలు.
– మల్లేశం, యువకుడు తాడ్మన్నూర్

సమాధానం: సిబ్బందిని పంపించి తీగలను పరిశీలిస్తాం. ఏదైనా ప్రమాదం సంభవించే ఆస్కారం ఉంటే వాటిని తొలగించి మరో చోటు నుంచి వేస్తాం. లేని పక్షంలో ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తాం.
– నాగరాజు ఏడీఈ విద్యుత్తు శాఖ అందోలు

సమస్య: జోగిపేటలోని దర్గా సమీపంలోని మురుగు కాలువ పైకప్పు శిథిలమైంది. దానిపై నుంచి రాకపోకలు సాగించాలంటే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి. **– నర్సింలు, ప్రైవేటు ఉద్యోగి జోగిపేట**

సమాధానం: కౌన్సిల్ సమావేశం సూచనల మేరకు కావాల్సిన నిధుల అంచనాలను తయారు చేస్తాం. నిధులు మంజూరైతే కాలువ పైకప్పు నిర్మాణ పనులను చేపడుతాం. **– రాజేశ్వర్, నగర పంచాయతీ కమిషనర్ అందోలు–జోగిపేట**

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన



చిన్నారులతో మాట్లాడుతున్న సర్పంచి శోభాజయరాం

పుల్కల్, న్యూస్‌టుడే: బొమ్మారెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని మంగళవారం సర్పంచి శోభాజయరాం పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న శౌచాలయాల నిర్మాణాలను చూసిన అనంతరం కేంద్రానికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. పౌష్టికాహారం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పిల్లల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని కార్యకర్తకు సూచించారు. ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని కోరారు.

అందుబాటులో తాడిపత్రులు

పుల్కల్: మండలానికి తాడిపత్రులు వచ్చాయని మండల విస్తీర్ణాధికారి మనీష తెలిపారు. నేడు కావాల్సిన రైతులకు కార్యాలయంలో అందజేస్తామని, రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా నంబరును వెంట తీసుకురావాలని సూచించారు.

పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు

మునిపల్లి: మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చిన్నారులు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. సోమవారం పాఠశాలలకు సెలవు కావటంతో మంగళవారం అంతారం, మల్లికార్జునపల్లి, చీలపల్లి తదితర ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులు కేక్ కోసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో అంతారం సర్పంచి సిద్దన్నపాటిల్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సౌభాగ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాల్‌రాజ్, ఉపాధ్యాయులు సుజాత, చంద్రమౌళి, సృజనకుమారి, రామకృష్ణారెడ్డి, నాగేశ్వర్‌రావు, సుజావుద్దీన్, రాజేశ్వర్‌రావు, ఎస్‌ఎంసీ కమిటీ అధ్యక్షులు రాములు, లక్ష్మణ్ పాల్గొన్నారు.



అంతారంలో కేక్ కోస్తున్న సర్పంచి సిద్దన్నపాటిల్

టేక్మాల్: నూతన సంవత్సర సంబురాలను టేక్మాల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులు కేక్ కోశారు. ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

వట్‌పల్లి, న్యూస్‌టుడే: వట్‌పల్లి, మేడికుంద, హుసేన్‌నగర్ తదితర ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు కేక్ కోసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వట్‌పల్లిలో ఇన్‌ఛార్జి ఎంఈఓ కృష్ణ కేక్‌కోసి విద్యార్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సిద్దేశ్వర్, ఉపాధ్యాయులు మూర్తి, మహేశ్, సిద్దయ్య, మల్లేశం, నవీన, పద్మాకర్, మహేందర్ తదితరులు ఉన్నారు.

ఎంపీపీ కార్యాలయంలో...

రాయికోడ్: నూతన సంవత్సరం కొంగొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని స్థానిక ఎంపీపీ వెంకట్‌రావు పాటిల్ అన్నారు. మంగళవారం రాయికోడ్‌లోని ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీడీఓ స్టీవెన్‌లీన్‌తో కలిసి కేక్ కోశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ రషీద్, జూనియర్ అసిస్టెంట్ సుభాష్, నాయకులు అవుగొండ నరేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



వట్‌పల్లిలో కేక్ కోస్తున్న ఇన్‌ఛార్జి ఎంఈఓ కృష్ణ

సదస్సు విజయవంతానికి పిలుపు



సమావేశంలో మాట్లాడుతున్న నర్సమ్మ

టేక్మాల్: ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ డిమాండ్ చేశారు. మండల సామాజిక, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలతో టేక్మాల్‌లో మంగళవారం సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఉద్యోగ, విద్యార్థి, నిరుద్యోగుల కోసం టీమాస్ ఏర్పాటు చేసి ఉద్యమిస్తామని తెలిపారు. టేక్మాల్ మండలంలో ఈనెల 7న నిర్వహించే టీమాస్ సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

తెరపై ఈనాడు

జోగిపేట:	శ్రీ వెంకటేశ్వర	: ఎంసీఏ
సంగారెడ్డి:	నటరాజ్	: 2 కంట్రీస్
రుక్మిణి		: ఎంసీఏ
	సితార	:హలో

– జోగిపేట టౌన్, న్యూస్‌టుడే:

అందోలు

నేడు క్షేత్ర సహాయకుల సమావేశం

రాయికోడ్: స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో నేడు క్షేత్ర సహాయకుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఈజీఎస్ విష్ణువర్ధన్ తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, ఉపాధిహామీ పనులు, శౌచాలయాల నిర్మాణం, బిల్లుల చెల్లింపుపై సమీక్షించనున్నట్లు ఆయన తెలిపారు.

నిధులున్నా... నిర్లక్ష్యమే..!

న్యూస్‌టుడే, రాయికోడ్

ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోతున్నాయి. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు సమకూరక తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. నిర్మాణాలు ప్రారంభించి ఏళ్ల గడుస్తున్నా అర్ధంతరంగా వదిలేయడంతో విద్యార్థులకు గదుల కొరత తీరని సమస్యగానే మారింది. మండల పరిధిలోని పలు పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణాలు నిలిచిపోయి అధికారుల నిర్లక్ష్యానికి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. నిధులున్నా పనులు చేపట్టడంలో గుత్తేదారుల అలసత్వంగానే నిర్మాణాలు నిలిచిపోతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వివిధ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులపై న్యూస్‌టుడే కథనం...



జంబ్గి(కె)లో పిల్లర్ల స్థాయిలో అదనపు తరగతిగది



కర్చల్ ప్రాథమిక పాఠశాలలో...

నిలిచిన నిర్మాణాలు...

రాయికోడ్ మండల పరిధిలోని యూసుఫ్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో సర్వశిక్షా అభియాన్ పథకం కింద నిర్మించిన అదనపు తరగతి నిర్మాణం పనులు పైకప్పు వరకు నిర్మించి వదిలేశారు. రెండేళ్లుగా పనులు చేపట్టకుండా అసంపూర్తిగానే వదిలేశారు. సింగీతంలోని ఉర్దూ మాధ్యమ పాఠశాల రెండంతస్తుల భవన నిర్మాణ పనులను నాలుగేళ్ల క్రితం ప్రారంభించినప్పటికీ ఇప్పటి వరకు పూర్తి కాలేదు. దీంతో అసంపూర్తి భవనంలోనే విద్యార్థులకు తరగతులను నిర్వహించాల్సి వస్తోంది. రాయికోడ్‌లోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో పదేళ్లుగా అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. కర్చల్‌లోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో చేపట్టిన అదనపు తరగతి పనులు పిల్లర్ల, బేస్‌మెంట్ స్థాయిలోనే వదిలేశారు. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేక వరండాలోనే తరగతులను నిర్వహిస్తున్నారు. గతంలో సర్వశిక్షా అభియాన్ కింద నిర్మించిన రెండు అదనపు తరగతి గదుల పైకప్పు పెచ్చులూడుతుండటంతో ఆ గదుల్లో తరగతులను నిర్వహించడం లేదు. జంబ్గి(కె) పాఠశాలలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడాది క్రితం అదనపు తరగతి నిర్మాణానికి పిల్లర్లు, బేస్‌మెంట్ వేసి అలానే వదిలేశారు. ప్రస్తుతం పనుల్లో ఎలాంటి పురోగతి లేదు. దీంతో అదనపు తరగతి పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. ఈ విషయమై ఎంఈఓ శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. ఆయా పాఠశాలల్లో నిలిచిన తరగతి గదుల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆర్‌వీఎం అధికారులను కోరామని తెలిపారు.

అసంపూర్తిగా అదనపు గదులు



పెచ్చులూడి ఇలా...

ఉపాధ్యాయ సంఘాల కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ అశోక్‌కుమార్, ఎస్సై నారాయణ

రేగోడ్, న్యూస్‌టుడే: మండల పీఆర్టీయూటీఎస్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రేగోడ్‌లో 2018 సంవత్సర కాలమానిని ఎంఈఓ అశోక్‌కుమార్, ఎస్సై నారాయణ, సర్పంచి సునీత చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజు, సాయిలు, మండలశాఖ అధ్యక్షుడు అంజిబాబు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రేగోడ్ మండల టీఎస్‌యూటీఎఫ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంఘం జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ చేతుల మీదుగా యూటీఎఫ్ కాలమానిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం అధ్యక్షుడు నాగయ్య, కార్యదర్శి అశోక్, రాజు, గంగారాం, సాయిలు, విఠల్‌నాయక్, హన్మండ్లు బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి, న్యూస్‌టుడే: మండల పీఆర్టీయూటీఎస్ సంఘం ఆధ్వర్యంలో 2018 సంవత్సర కాలమానిని మంగళవారం ఎమ్మార్సీ ఆవరణలో ఇన్‌ఛార్జి ఎంఈఓ కృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పీఆర్టీయూ సంఘం ఉపాధ్యాయుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్‌కుమార్‌గౌడ్, రాంరెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షుడు దిగంబర్‌రావు, సీపీఎస్ మండలశాఖ అధ్యక్షుడు సిద్దేశ్వర్, ప్రధాన కార్యదర్శి రంజ్యానాయక్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, స్వప్న, శ్రీదేవి, అనిత, రజిత, నాగసంగప్ప, విజయరావు, శ్రీకాంత్, రవీందర్, నవనీత, సంజీవులు, వీరన్న, రఘురాంరెడ్డి, మూర్తి, యాదయ్య, రషీద్ తదితరులు ఉన్నారు.

అల్లాదుర్గం, న్యూస్‌టుడే: అల్లాదుర్గంలోని ఎమ్మార్సీ భవనంలో నూతన సంవత్సర కాలమానిని ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మంగళవారం విడుదల చేశారు. పీఆర్టీయూ, టీఎస్‌యూటీఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పోచయ్య, సంఘం నాయకులు జనార్దన్, నాగరాజు, ధనుంజయ, అనురాధ, కందర్ప, రవికుమార్, కిష్టయ్య, కమార్‌రావు, అర్జున్, సాయన్న, లక్ష్మణ్, సుభాష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్ద వ్యాధి నిర్ధారణతో మేలు



రేగోడ్ పీహెచ్‌సీలో కిట్లను అందజేస్తున్న ఎంపీడీఓ బస్వన్నప్ప

రేగోడ్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు ఇంటి వద్దే రోగ నిర్ధారణ సౌకర్యాలు కల్పించడం ఎంతో మేలని ఎంపీడీఓ బస్వన్నప్ప అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆయా గ్రామాల నుంచి వచ్చిన ఆశ కార్యకర్తలకు రోగ నిర్ధారణ కిట్లను పంపిణీ చేసి వినియోగించే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ స్వచ్ఛత ఆరోగ్యం అందరి హక్కు అనే కార్యక్రమం నిర్వహిస్తోందని, అందులో భాగంగానే ఆశ కార్యకర్తలకు క్యాన్సర్, మధుమేహం, పక్షవాతం, గుండె తదితర సంబంధ వ్యాధుల నిర్ధారణను ఇంటి వద్దే చేసి వ్యాధుల గుర్తింపు, ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తామని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యురాలు స్వేతప్రియ, సర్పంచులు సునీత, రవీందర్, ఆసుపత్రి పర్యవేక్షకుడు ఈశ్వర్‌గౌడ్, ఆయా గ్రామాల ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వినతి

మర్పల్లి, (రేగోడ్): అసంపూర్తిగా శౌచాలయం నిర్మించారు. గుంతపై మూత వేయడం మరిచారు. ప్రమాదవశాత్తు గుంతలో పడి గేదె మృతి చెందింది. బాధితుడు రాములు తెలిపిన వివరాల ప్రకారం... మర్పల్లి గ్రామంలో స్వచ్ఛభారత్ కింద శౌచాలయం నిర్మాణానికి తీసిన గుంతపై ఎటువంటి కప్పు వేయకుండా అసంపూర్తిగా వదిలేశారు. దీంతో మంగళవారం అటుగా వెళ్లిన బాధితుని గేదె గుంతలో పడి మృతి చెందింది. నష్టపరిహారం అందించి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

ఆర్.ఇటిక్యాల, (రేగోడ్): ప్రతి ఒక్కరు దైవచింతన అలవాటు చేసుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీ సోమలింగ శివాచార్య మహారాజ్ అన్నారు. మంగళవారం ఆర్.ఇటిక్యాలలో ఏర్పాటు చేసిన ధార్మిక జాగృతి సత్సంగ్ కార్యక్రమంలో పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. భారత సంస్కృతిని కాపాడుకునేందుకు హిందువులందరు కృషి చేయాలన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం బిమ్మంద పీఠం ద్వారా గ్రామాల్లో ధార్మిక జాగృతి సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహించి దైవం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జీవిత బీమా సంస్థ కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ సంచాలకుడు బసంత్‌రావు, భక్తులు ఈశ్వరప్ప, బస్వరాజ్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

బుధేరా, (మునిపల్లి): మండల పరిధిలోని బుధేరా ఎల్లలింగా ఆశ్రమంలో శ్రీ ఎల్లలింగా మహారాజ్ డోలారోహణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో డోలారోహణాన్ని ప్రత్యేకంగా రంగు రంగుల పూలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం బుధేరా ఆశ్రమ పీఠాధిపతి దస్తగిరి మహారాజ్ అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆశ్రమ పీఠాధిపతి, భక్తులు

అయ్యప్ప స్వామికి పల్లకీసేవ

జోగిపేట టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజరాజేశ్వర ఆలయంలో అయ్యప్ప మాలధారులు మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉత్సవమూర్తికి అభిషేకం చేశారు. అనంతరం పల్లకీలో అయ్యప్ప స్వామి విగ్రహాన్ని భజన పాటలతో నడుమ మధ్యరంగం, పోచమ్మ ఆలయం మీదుగా హౌసింగ్ బోర్డు కాలనీలోని అయ్యప్ప ఆలయం వరకు ఊరేగించారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి



కిషోర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాగరాజు

పోతులబోగుడ, (వట్‌పల్లి): పోతులబోగుడ ఆదర్శ పాఠశాలకు చెందిన కిషోర్‌గౌడ్ ఇటీవల పటాన్‌చెరు మండలం బీరంగూడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ద్వితీయ స్థానం పొంది రజత పతకం సాధించారు. మంగళవారం పాఠశాల సిబ్బందితో పాటు తెరాస మండల ఎస్సీ విభాగం అధ్యక్షుడు నాగరాజు శాలువా, పూలమాలలతో కిషోర్‌గౌడ్‌ను సన్మానించారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని అప్పుడే వ్యక్తిగత గుర్తింపుతో పాటు సమాజంలో మంచి పేరు వస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకుడు హన్మంత్‌రెడ్డి, పీజీటీ శివరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు చేయూత



దుస్తులు అందజేస్తున్న జైపాల్‌నాయక్

పుల్కల్, న్యూస్‌టుడే: చక్రియాల్ గ్రామంలో చెరకు నరకడానికి వచ్చిన వలస కూలీలకు మంగళవారం చెరకు అభివృద్ధి మండలి సంచాలకుడు జైపాల్ నాయక్ చేయూత నందించారు. శివారులో వేసుకున్న కూలీల గుడిసెలు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని కాలిపోయాయి. ఈ సందర్భంగా ఆయన బాధితులను పరామర్శించి వారికి దుస్తులు, దుప్పట్లు, బియ్యం అందజేశారు. ఆయన వెంట గిరిజన నాయకుడు రాజేందర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

ఆక్రమణదారులపై చర్యలకు వినతి

పుల్కల్, న్యూస్‌టుడే: గొంగ్లూరుతండాలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నకిలీ పాస్‌పుస్తకాలు సృష్టించి బ్యాంకు రుణాలు పొందారని గిరిజన యువకులు తహసీల్దార్ సమ్మయ్యకు విన్నవించారు. మంగళవారం తండాకు చెందిన యువకులు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి సూచించిన వివరాల ప్రకారం విచారణ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే పాలనాధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు.